18 వ వసంతంలోకి

సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 3 సెప్టెంబర్ 2024 పేజీలు 11

## పేదోడికో న్యాయం...

# ఉన్నోడికో న్యాయమా....?



- పెద్దలను వదిలి పేదలపైన ప్రతాపమా...?
- 70 ఏళ్లుగా ఉంటున్న వారికి ఇప్పుడు నోటీసులా...?
- చెరువులను కబ్జా చేసిన బడా బాబులపై చర్యలేవి..?
- పేదోడి జోలికొస్తే ఊరుకునే ప్రసక్తే లేదు
- పేదల పక్షాన న్యాయపోరాటం చేస్తాం

ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైడ్రాధికారులు ఎన్నో ఏళ్లుగా నివాసాలు ఉంటున్న నిరుపేద కుటుంబాలను భయబ్రాంతులకు గురి చేస్తూ ఇండ్లను కూల్చివేస్తామని నోటీసులు ఇవ్వడం సరైన పద్ధతి కాదని, అలా చేస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో కలిసి హైడ్రా నోటీసులు ఇచ్చిన కుటుంబాలను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కలిశారు. ఈ సందర్భంగా నోటీసులు అందుకున్న నిరుపేద కుటుంబాలను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక కాలనీవాసులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నివాసాలు ఉంటూ జీవనం గడుపుకుంటున్న తమ కడుపును కొట్టి ఇండ్లను కూల్చి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఇండ్లు కూలిపోకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కృష్ణారావును కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ...హరిజన బస్తీ ప్రాంతాలలో 70 సంవత్సరాలుగా ఇండ్లు నిర్మించుకొని నిరుపేద కుటుంబాలు నివాసం ఉంటున్నాయన్నారు. హమాలి పనులకు, కూరగాయ మార్కెట్లకు, కూలీలకు వెళ్లి కష్టం చేసుకుని జీవిస్తున్న నిరుపేద కుటుంబాలు జీవనం గడిపే ప్రాంతాలైన ఈ కాలనీలలో కొంతమంది రిజిస్ట్రేషన్లు చేసుకున్న ఇండ్లకు సైతం హైడ్రాధికారులు నోటీసులు జారీ చేయడం బాధాకరమైన విషయమన్నారు. హైడ్రాధికారులకు బడా బాబులు చెరువులు, కుంటలు కబ్జాలు చేసి భవంతులు నిర్మించుకుంటే వాటిని కూలగొట్టడం మర్చిపోయి, పేదవారు నివసించే ప్రాంతాలలో కూల్చివేతలు చేపట్టడం సరికాదన్నారు. కొంతమంది నాయకులు చెరువు ప్రాంతాలలో ఇండ్లు కట్టుకొని నివాసం ఉంటున్నారని మళ్లీ వారే నిరుపేద కుటుంబాల పైన చర్యలు తీసుకోవాలని కోరడం హాస్యస్పదంగా ఉందన్నారు. నిరుపేదలు నివసించే ప్రాంతాలలో హైడ్రా అధికారులు నోటీసులు ఇచ్చి ప్రజలను నిద్ర లేకుండా భయబ్రాంతులకు గురి చేయడం సరైనది కాదన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే న్యాయస్థానానికి వెళ్లి పేద ప్రజల తరఫున న్యాయపోరాటం చేస్తామని ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వాన్ని హైడ్రాధికారులను హెచ్చరించారు.

### అధికారులు సమన్వయంతో

# పనిచేయాలి

### ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సూచించారు. సోమవారం కుత్బుల్లాపూర్ లోని జంట సర్కిళ్లయిన కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల ఉప కమిషనర్లు నర్సింహా, మల్లా రెడ్డిలు, వివిధ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్లలోని కాలనీలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి వర్షపు నీటి ప్రభావాన్ని తగ్గించాలన్నారు. అదేవిధంగా ప్రజలు సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియాల బారిన పడకుండా దోమల నివారణకై కాలనీలలో స్ప్రే చేయించాలని, ఈ విషయాలపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఇంజనీరింగ్ డిఈ రూపాదేవి, ఏఈ లక్ష్మీ గణేష్, కిష్టప్ప, మల్లారెడ్డి, రవీందర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

### గణేశ్ నవరాత్రులపై నిర్వహించిన జిహెచ్ఎంసి అధికారుల సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్లు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిహెచ్ఎంసి అధికారుల సమావేశంలో ఎల్బీనగర్ నియోజకవర్గం కార్పొరేటర్లు సూచించారు. మిగతా 6లో

# త్రాగునీరు సరఫరాలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

**-క్వాలిటీ కంట్రోల్ బృందాలు క్షేత్ర స్థాయిలో పర్యటించాలి - రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం దాన కిషోర్**



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):గ్రేటర్ పరిధిలో త్రాగునీరు సరఫరాలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం దాన కిషోర్ జలమండలి అధికారులకు సూచించారు.భారీ వర్షాల నేపథ్యంలో సోమవారం సాయంత్రం మాసబ్ ట్యాంక్ లోని టి యు ఎఫ్ ఐ డి సి కార్యాలయంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఈడి మయాంక్ మిట్టల్, ఉన్నతాధికారులతో త్రాగునీరు సరఫరా పై సమీక్షా సమావేశం నిర్వహించారు. సీవరేజ్ , త్రాగునీరు సరఫరాలో ఎదురయ్యే సమస్యలను దూరం చేసేందుకు జీఎం, డీజీఎం, మేనేజర్‌లు, ఇతర సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించాలని చెప్పారు.వర్షాల వల్ల త్రాగునీరు కలుషితం అయ్యే అవకాశం ఉన్నందున నీటిని సేకరించింది మొదలు వినియోగదారులకు సరఫరా చేసే వరకు.. నిల్వ చేయడం, శుద్ధి ప్రక్రియ, క్లోరినేషన్, పంపింగ్, ట్రాన్స్ మిషన్, డిస్ట్రిబ్యూషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.సమస్యాత్మక ప్రాంతాల్లో జలమండలి అధికారులు, జిహెచ్ఎంసి అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. వాటర్‌లాగింగ్ పాయింట్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ముంపు ప్రాంతాల్లో నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. సాధ్యమైన ప్రాంతాల్లో క్లోరిన్ బిల్లలు పంపిణీ చేయాలని సూచించారు. కలుషిత నీరు సరఫరా అయ్యే ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. పని చేసే ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హోల్స్ తెరవకుండా చూడాలన్నారు. కంట్రోల్ రూం ఏర్పాటు చేసి ప్రజా ఫిర్యాదుల పై సత్వరమే స్పందించాలని చెప్పారు.భారీ వర్షాలకు జలమండలి కి చెందిన ఆస్తుల నష్ట వివరాలను అందజేయాలన్నారు.

## బి.ఎస్.ఎన్.ఎల్. అండర్ గ్రౌండ్ కేబుల్‌ను తస్కరించిన 14 మంది నిందితులను పట్టుకున్న బోయిన్‌పల్లి పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బి.ఎస్.ఎన్.ఎల్.కు చెందిన అండర్ గ్రౌండ్ కాపర్ కమ్యూనికేషన్ కెబుల్ వైర్లను తస్కరించి, తప్పించుకుని తిరుగుతున్న ఘరానా ముఠాను బోయిన్‌పల్లి పోలీసులు అరెస్టుచేసి,వారివద్దనుంచి సుమారు 10లక్షల విలువైన కెబుల్ వైర్‌ను,బజాజ్ ప్యాసింజర్ ఆటో,బజాజ్ పల్సర్ బైక్,హిరో హెడ్.డి. బైక్,రెండు జాకెట్లను,రెండు ఐరన్ డిగ్గింగ్ బార్ పిన్ షేప్ రెండు హ్యాయ్‌లను స్వాధీనం చేసుకోవడ ం జరిగిందిన నార్త్ జోన్ డి.సి.పి. ఎస్. రాశ్మి పెరుమల్ తెలిపారు. ఈమేరకు సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చోరీకి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. నిందితులు వి.వినోద్,బండారి వీరన్న,వేముల శ్రీను,గుంజా రాములు,వేముల రాజేష్, గోగులా వినోద్,వేముల యేసు,వేముల నాగరాజు,వల్లపు వినయ్,వేముల సైదులు,గుంజా కృష్ణ,బండారి ప్రవీణ్,ఒంటిపూడి రాంబాబుతోపాటు క్రైమ్ ప్రాపర్టీ రిసీవర్స్ కేతావత్ రమేష్,గొల్లియాల సత్యనారాయణలతో,పాటు ఏ-1 బండారి రమేష్‌లుకల్సి ఓ ముఠాగా ఏర్పడ్డారు. వీరిలో ఏ-1 బండారి రమేష్ ,ఏ-15 మక్కాల వినోద్,ఏ-16 రైలోల్లు మహేష్‌లు పరారీలో ఉన్నారని ఆమె తెలిపారు. ఈ ముఠాకల్సి రాత్రిపూట బి.ఎస్.ఎన్.ఎల్.కు చెందిన కాపర్ కెబుల్ వైర్ల నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతానికి అసలైన బి.ఎస్.ఎన్.ఎల్. ఉద్యోగులుగా నటించి, ప్రత్యేకంగా జాకెట్‌ను ధరించి, రాత్రిపూట ఈ కెబుల్ వైర్‌ను ఆటోలో తస్కరించుకుని,తమకు తెలిసన ఇద్దరు స్క్రాప్ వ్యాపారులకు అమ్ముతుంటారు. బి.ఎన్.ఎస్.ఎల్. ఉద్యోగులు రోడ్డుమీ మాయం అయిన విషయాన్ని బోయిన్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును అందుకున్న పోలీసులు రంగంలోకి దిగి సి.సి.పుటేజీ కెమెరాలద్వారా నిందితుల ఆచూకి చేసుకుని,ఈ గ్యాంగ్ తాడ్‌బన్ చౌరస్తావద్ద ఆటో,టూ వీలర్‌మీద కెబుల్ వైర్లను తరలిస్తుండగా, తమ పోలీసులు మాటువేసి 14 మంది నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి కెబుల్ వైర్లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు,పరారీలోనున్న వారికోసం గాలిస్తున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో నార్త్ జోన్ అదనపు డి.సి.పి. పి. ఆశోక్‌కుమార్,బేగంపేట్ డివిజన్ ఏ.సి.పి. పి. గోపాలకృష్ణారెడ్డి, బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ బి. లక్ష్మినారాయణరెడ్డి,అదనపు ఇన్‌స్పెక్టర్ వి. సర్దార్ నాయక్,ఎస్.ఐ. డి. తుల్జారామ్,క్రైమ్ స్టాప్ అనిల్‌కుమార్,రమేష్ మురారి, శివకుమార్,ఎం. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## విపత్తులు ఎదుర్కొనేందుకు నిరంతరం సిద్ధంగా ఉండాలి -అధికారులకు ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆదేశం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: విపత్కర సందర్భాల్లో ప్రజలకు అండగా నిలుస్తామని, అధికార యంత్రాంగంతో పాటు తమ పార్టీ ప్రజా ప్రతినిధులు సైతం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు పద్మారావు గౌడ్ సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పద్మారావు గౌడ్ సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అధికారులతో కలిసి సీతాఫలమండిలోని తమ క్యాంపు కార్యాలయంలో పద్మారావు గౌడ్ ఓ సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్పొరేటర్‌లు కంది శైలజ, సామల హేమ, రాసూరి సునీత రమేష్, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆశాలత, ఎంఆర్ఓ భూపతి గౌడ్, డీఈ వెంకటేశ్వర్, స్వర్ణలత, శ్రీనివాస్, ఎస్.ఐ. గంగాధర్, విద్యాధికారి డాక్టర్ సక్కుబాయి తో పాటు వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు, బీఆర్ఎస్ యువ నేత తీగుల్ల రామేశ్వర్ గౌడ్, నాయకులు రాజసుందర్, కంది నారాయణ, లింగాని శ్రీనివాస్, కంది నారాయణ తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పద్మారావు గౌడ్ మాట్లాడుతూ గత దశాబ్ద కాలంలో తాము చేపట్టిన చర్యలు ఫలించి సికింద్రాబాద్ పరిధిలో వర్షాల వల్ల ఇబ్బందులు తలెత్తలేదని వివరించారు. గతంలో చిన్నపాటి వర్షాలకు కూడా లాలాపేట, భవానీ నగర్ తదితర ప్రాంతాల్లో దారుణ పరిస్థితులు చోటుచేసుకొనేవని తెలిపారు. గత పదేళ్ళ కాలంలో లాలాపేట్ వద్ద రూ.4 కోట్లతో కొత్త కల్వర్టు, ఫ్రైడే మార్కెట్, మహమ్మద్ గూడా, ఎల్ నారాయణ నగర్ ప్రాంతాల్లో రూ.2.5 కోట్ల ఖర్చుతో కల్వర్టులు నిర్మించామని తెలిపారు. సీతాఫలమండి లోని తమ కార్యాలయంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుంది, విపత్కర సందర్భాల్లో ప్రజలు ఆదుకొనేలా ఏర్పాట్లు జరిపామని తెలిపారు. వర్షాలు కురుస్తున్న దశలో తాను నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని, అధికారులు తమకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. తిరగాల్సిన అగత్యం నివారించాలని సూచించారు.

## గొప్ప మహోన్నత వ్యక్తి వైఎస్సార్

★ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేపూల శ్రీకాంత్‌యాదవ్

★వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు

★వైఎస్సార్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పించిన నాయకులు



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః దివంగత మాజీ సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజలకు సేవచేయాలని నిత్యం తపించిన గొప్ప మహోన్నత వ్యక్తి అని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేపూల శ్రీకాంత్‌యాదవ్ అన్నారు. వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పోరేషన్ కార్యలయం ఎదుట ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహనికి పూల మాలలు వేసి ఘణంగా నివాళుర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్సార్ ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో డిప్యూటి మేయర్ రె డ్డిశెట్టి శ్రీనివాస్, కార్పోరేటర్లు కుతాడి సాయి, ఎస్సీ సెల్ జిల్లా మహిళా కన్వీనర్ గండి సునిత, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అనంతలక్ష్మి, యూత్ అధ్యక్షులు మాట్ల వినయ్, కాంగ్రె స్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దు : గొట్టిముక్కల పాండురంగరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్:రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తుండటంతో వరద ప్రభావం ఎక్కువగా ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యుడు, పట్టభద్రుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టిముక్కల పాండురంగరావు కోరారు. అత్యవసరం అయితే తప్ప బయటకి రావద్దు అని అన్నారు.ముఖ్యంగా చిన్న పిల్లల పట్ల శ్రద్ధ వహించాలి వైరల్ ఫీవర్స్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి కావున అప్రమత్తంగా ఉండాలని కోరారు. బయట పని పై వెళ్ళినప్పుడు విద్యుత్తు స్థంబాలకి దూరంగా ఉండి రోడ్ల పై గుంతలు మాన్ హోల్స్ ని గమనించగలరు అని తెలిపారు.

### తెలంగాణ సగర రాజకీయ చైతన్య సదస్సును విజయవంతం చేద్దాం

- తెలంగాణ రాష్ట్ర యువజన సంఘం - సగరులలో రాజకీయ చైతన్యం దిశగా అడుగులు



కొంపల్లి మేజర్ న్యూస్ : సగరులలో రాజకీయ చైతన్యం దిశగా రాష్ట్ర సంఘం చేస్తున్న ఈ కృషిని అభినందిస్తూ, ఈ సదస్సును సగర సంఘం యువ నాయకులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సగర యువజన సంఘం నాయకులు సూచించారు. సోమవారం ప్రెస్ క్లబ్ హాల్లో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన హైదారాబాద్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో నిర్వహించే తెలంగాణ సగర రాజకీయ చైతన్య సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ సగర యువజన సంఘం అధ్యక్షులు సురేష్ సగర పిలుపు నిచ్చారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సగర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సగర, కోశాధికారి సాయి గణేష్ సగరలు మాట్లాడుతూ గత 5 సంవత్సరాల నుండి యువత రాజకీయాల్లోకి రావడానికి ఉత్సాహం చూపిస్తుందన్నారు. ఈ రాజకీయ చైతన్య సదస్సు ద్వారా రాజకీయ నాయకులు అవ్వాలనే తపన ఉన్నవారు మరింత అవగాహన పొంది వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపు దిశగా కృషి చేయాలని తెలిపారు. రాజకీయాల్లో వివిధ పార్టీల్లో ఉండే బీసీలకు ముఖ్యంగా సగర కులానికి సంబంధించిన నాయకులకు అన్యాయం జరుగుతుందని, కేవలం సగరులను ఓటు బ్యాంక్ గానే చూస్తుంది తప్పా నాయకులను చేయాలనే ఏ పార్టీ అనుకోవట్లేదని తెలిపారు. ఈ రాజకీయ చైతన్య సదస్సుకు తెలంగాణ సగర యువజన సంఘం నాయకులందరూ, వారు ప్రతినిత్యం వహిస్తున్న జిల్లాలు, ప్రాంతాలనుండి వివిధ రాజకీయ పార్టీలలో వార్డ్ నెంబర్ స్థాయినుంచి ఆపై వివిధ స్థాయిలో ప్రజాప్రతినిధిగా సేవ చేయాలనుకునే వారి వివరాలు సేకరించి ఈ సదస్సుకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కమిటీ అధ్యక్షులు మార్క సురేష్ సగర, ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సగర, కోశాధికారి సాయి గణేష్ సగర పాల్గొన్నారు.

## రహీంపురాలోని గౌండ్ల మఠంలో ధర్మకర్తల పాలక మండలి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః శ్రావణ మాసం చివరి రోజును పురస్కరించుకుని సోమవారం రహీంపురాలోని గౌండ్ల మఠంలో ప్రతి ఏటా మాదిరిగానే,ఈసారికూడ ఆలయ ధర్మ కర్తల పాలక మండలి ప్రతినిధులు కొత్త నవీన్‌కుమార్ గౌడ్,నిర్మల నీలకంఠం గౌడ్ ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు గోడిశాల నరేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కొత్త నవీన్‌కుమార్‌గౌడ్,సలహాదారులు నిర్మల నీలకంఠం గౌడ్‌లుకల్సి సూరబండేశ్వర,కాత్యాయనీ దేవిలకు వారు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి, కౌండిన్య హాల్‌లో భక్తులందరికి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలకెల్ల అన్నదానం ఎంతో గొప్పదని, ప్రతి ఏటా శ్రావణ మాసం ఉపవాసాలను భక్తులు ఎంతో భక్తి,శ్రద్ధలతో నిర్వహించి, దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు బుర్ర భాస్కర్‌గౌడ్,కార్య నిర్వాహకు కార్యదర్శి యఘ్నేశ్వర్‌గౌడ్,కోశాధికారి నిర్మల మనుజేందర్‌గౌడ్,కార్య నిర్వాహక కార్యదర్శి పంజాల ఆశోక్‌కుమార్ గౌడ్,గోదా వెంకటేష్ గౌడ్,దేశం శంకర్ హరిప్రసాద్ గౌడ్,సాయినాథ్ గౌడ్, కొత్త ప్రవీణ్‌కుమార్ గౌడ్,మల్లం శివకుమార్ గౌడ్,గడ్డమీది నాగేందర్‌గౌడ్,నిర్మల ప్రవీణ్‌కుమార్ గౌడ్,బి. ఆశోక్ గౌడ్,కె. శ్రీనివాస్ గౌడ్,ఎం. మధుసూదన్ గౌడ్,ఏ. శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

## అన్నదానం మహాదానం

▶▶ బల్లి శ్రీనివాస్, బాల మహేష్, నంగునూరి ఆశోక్‌కుమార్

▶▶ శ్రీబాలాజీ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః అన్నదానం మహదానమని శ్రీబాలాజీ అసోసియేషన్ కమిటి సభ్యులు పేర్కొన్నారు. శ్రావణమాసం సోమవారం సందర్భంగా జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని నాచారం ఫైర్ విక్టిం కాలనీలోని శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయం వద్ద శ్రీబాలాజీ అసోసియేషన్ కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజుల చేశారు. ఈసందర్భంగా కమిటి ప్రతినిధులు బల్లి శ్రీనివాస్, బాల మహేష్, నంగునూరి ఆశోక్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ...పేదలకు అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని, ఆకలితో ఉన్న వారికి అన్నంతో కడుపు నింపినప్పుడు కలిగే ఆనందం ఆంతా ఇంతా కాదని వారు తెలిపారు. శ్రావణ మాసంలో, ప్రతి అమవాస్య రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో కమిటి సభ్యులు మూల సోమయ్య, సిద్దులుయాదవ్, శాగంటి వెంకటేష్, వెంకటనర్సయ్య, బల్లి శ్రీధర్, పెద్ది మురళి, గణేష్, కట్కం శ్రీనివాస్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## 4న తెలంగాణ జనసమితి భారీ ర్యాలీ



: ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో తెలంగాణ జనసమితి విలేకరుల సమావేశం జరిగింది. ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడుఎం. నరసయ్య, బి.రాంచందర్, యశ్వంత్‌కుమార్,జైపాల్‌రెడ్డి,సురేశ్‌కుమార్,లక్ష్మణ్ ,మెరుగు శ్రీనివాస్ యాదవ్,అజయ్‌గౌడ్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.ఈనెల 4న ఎమ్మెల్సీ కోదండరాంకు ఆత్మీయ సత్కారం త్యాగరాయగానసభలో ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా భారీ ర్యాలీకి కూడా సన్నాహాలు చేస్తున్నట్లు ఎం.నరసయ్య తెలిపారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# విజయవంతమైన జాతీయ పాలియేటివ్ కేర్ ఇంటిగ్రేషన్ వర్క్ షాప్



- ఘనంగా హంస హోమియోపతి వైద్య కళాశాలలో ప్రారంభం
- పాల్గొన్న 700 మంది వైద్య విద్యార్థులు
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ ఆయుష్ డైరెక్టర్, ఐఏఎస్ ఎం. ప్రశాంతి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :హంస హోమియోపతి వైద్య కళాశాల , పరిశోధన కేంద్రం మరియు నాప్ క్రైమ్ తెలంగాణ చాప్టర్ అనుబంధం తో సంయుక్తంగా పాలియేటివ్ కేర్ ఒరియెంటేషన్, ఇంటిగ్రేషన్, ఇంటర్వెన్షన్ జాతీయ వర్క్ షాప్ ను కళాశాల ఆడిటోరియం లో సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ఆయుష్ డైరక్టర్, ఐఏఎస్ శ్రీమతి. ఎం.ప్రశాంతి మాట్లాడుతూ... ఈరోజుల్లో ప్రతి మనిషి తన జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు అన్నిరకాల వైద్య విధానాలు వాడవలసిన అవసరం ఉందని తెలియ చేశారు.గౌరవ అతిథి , జె.యస్.పి యస్ ప్రభుత్వ హోమియోపతిక్ వైద్య కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. అల్లోపతీ , ఆయుర్వేద , యునాని హోమియో , నేచురో పతి , సిద్ధ వంటి వైద్య విధానాల ప్రాముఖ్యతను తెలిపారు. ఈ రోజు నిర్వహిస్తున్న ఈ వర్క్ షాప్ లో



దాదాపుగా తెలంగాణా లో ఉన్న అన్ని హోమియో వైద్య కళాశాలల నుండి సుమారు ఏడు వందలమంది వైద్య విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. హంస హోమియోపతి వైద్య కళాశాల డైరక్టర్ డాక్టర్ ఉమేష్ అక్కలదేవి మాట్లాడుతూ.. క్యాన్సర్ , బ్రెయిన్ స్ట్రోక్ , పక్షవాతం వంటి వ్యాధులకు పాలియేటివ్ కేర్ చాలా అవసరం ఉంటుందని , ఈ వర్క్ షాప్ ద్వార విషయ పరిజ్ఞానం పొందవచ్చని తెలిపారు. వివిధ వైద్య విధానాల నిపుణులు ప్రసంగించారు.

# భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

**- లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎమ్మెల్యే గాంధీ విజ్ఞప్తి - ప్రజలకు ఇబ్బందులు రాకుండ చూడాలి అధికారులకు,సిబ్బందికి ఎమ్మెల్యే గాంధీ ఆదేశం... - లోతట్టు ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే గాంధీ**




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.గత మూడు రోజులనుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో నగర జీవనం స్తంభించింది. ఎక్కడికక్కడ నాలాలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాల్లోకి నీరు చేరింది. దీంతో సమీపంలోని ఇళ్లలోకి సైతం నీరు చేరి జనాలకు ఇబ్బందులు తప్పడం లేదు. గంగారం పెద్ద చెరువు ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లలో పూర్తిగా నీరు చేరింది. అపర్ణకు వెళ్లే దారిలో పూర్తిగా నీరు చేరడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో గత రాత్రి నుండి స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ క్షేత్రస్థాయిలో పర్యటించారు.సోమవారం ఉదయం నుండి మియాపూర్,చందానగర్,హాఫీజ్ పెట్,శేరిలింగంపల్లి డివిజన్ లలో ఆయా కార్పొరేటర్లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ లోతట్టు ప్రాంతాలలో పర్యటిస్తూ అధికారులను అప్రమత్తం చేస్తున్నారు.దీప్తిశ్రీనగర్, గంగారం, మియాపూర్ లక్ష్మీ నగర్ చెరువు, అల్విన్ కాలనీ ఫేజ్ 2, అంబీర్ చెరువు, ఎల్లమ్మబండ, ధరణి నగర్, లింగంపల్లి, చందానగర్ గంగారం పెద్ద చెరువు తదితర ప్రాంతాల్లో పర్యటించారు. జీహెచ్ఎంసీ సిబ్బందితో మ్యాన్ హోల్స్ లను క్లియర్ చేయించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. అయితే సిబ్బందిని నియమించారు.వర్షాలకు రోడ్లపై ఎక్కడా నీరు నిల్వకుండా తగు చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రాంతాల్లో రోడ్ల మీద నుంచి కాల్వల్లోకి వరద వెళ్లేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని విభాగాల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించారు.భారీ వర్షాల వలన ప్రమాదాలు,ప్రాణ నష్టం జరగకుండా నియమించబడిన అధికారులు, సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని తమకు కేటాయించిన కాలనీల్లో పర్యటించి ప్రమాదరకార మ్యాన్ హోల్స్,నాలాలకు సేఫ్టీ జాలీలు,అనధికార సెల్లార్ గుంతలు,శిథిల భవనాలు,లోతట్టు ప్రాంతాలు మొదలైనవి గుర్తించి ఎప్పటికప్పుడు అధికారులకు సమాచారం ఇచ్చి గుర్తించిన వాటిలో పనులు వెంటనే జరిగేలా చూడాలని డీసీ సూచించారు. నిర్లక్ష్యం వహించకుండా అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండి సర్కిల్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,మంజుల రఘునాథ్ రెడ్డి,ఉప్పలపాటి శ్రీకాంత్,ఇంజనీరింగ్ విభాగం అధికారులుఈఈ జికెడి ప్రసాద్ , డీఈ రమేశ్,ఏఈ భాస్కర్,మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘునాథ్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, యాదగిరి గౌడ్, నాయి నేనీ చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,గోపాల్ యాదవ్, రవి యాదవ్, శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD
O.S. NO. 403 OF 2024
Between :
VeeraPhaneendraAila@AilaVeeraPhaneendra .....Plaintiff
AND
Deputy Commissioner GHMC, Hyderabad& Others ...Defendants
To,
ALL CONCERNED,
This is to bring to the notice of the general public that the above named plaintiffs have filed the above suit, O.S. No.403 Of 2024, on the file of Hon'ble II Additional Chief Judge, City Civil Court at Hyderabad for Declaration as Legal Heirs with respect to the immovable Properties vide 1) Municipal No.4-5-701&702, Kutbiguda, Hyderabad 2) House No.164 LIG, Phase VII, Kukatpally, Hyderabad and 3) Plot No. 461,Survey No.176,176A &176AA, Maheswaram Mandal, Ranga Reddy Dist. belonging to the deceased Late Shri.BhavaniShankerAila@AyelaBhavaniShanker and Late Smt. Krishna veniAila@ A. Krishnaveni. The said O.S. stands posted now to 14.10.2024. If any members of general public has any objection of the same, they are hereby called upon to appear before the court of Hon'ble II Additional Chief Judge, City Civil Court at Hyderabadon 14.10.2024 at 10.30.a.m. failing which the court shall proceed with the next step in the matter.
ISSUED UNDER ORDERS OF THE COURT//
M. Kirankumar, Advocate
C/o Shri. Udaykumar
H.No.3-4-180, Lingampally,
Kachiguda
Hyderabad - 500027

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు 'అఫ్జల్ బాయ్' కన్నుమూత





మౌలాలి, మేజర్ న్యూస్ : మౌలాలి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అఫ్జల్ బాయ్ (85) కన్ను మూశారు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. సోమవారం తెల్లవారు జామున గుండెపోటు రావడంతో మౌలాలి చౌరస్తా సమీపంలోని తన ఇంటి వద్దనే ఆయన మృతి చెందారు. ఆయనకు ముగ్గురు కుమారులు, కుమార్తెలు ఉన్నారు. అఫ్జల్ బాయ్ మరణవార్త విన్న వివిధ పార్టీల నాయకులు, తన బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, స్థానిక ముస్లింలు మృతుని నివాసానికి వచ్చి కడసారి ఆయన మృత దేహాన్ని దర్శించుకుని ఘనంగా నివాళులు అర్పించారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్, సీనియర్ నేత , మౌలాలి గౌడ సంఘం పెద్దలు బిజ్జా దాసుగౌడ్ , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీకే మహేష్ ముదిరాజ్, మనకల మోహన్ యాదవ్, మైనారిటీ నాయకులు రయూసుద్దీన్,
ఎంఏ ఖుద్దూస్, నయూమ్ ఖాన్, మహ్మద్ ఉస్మాన్, ఖాజాపాషా, రహీమ్ తదితరులు ఆయన భౌతిక ఖాయాన్ని దర్శించుకుని నివాళులర్పించారు. మృతుని కుటుంబీకుల ను పరామర్శించి, తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. సాయంత్రం మౌలాలి ఎస్పీ నగర్ లోని శ్మశానవాటికలో దఫనయ్ (అంత్యక్రియలు) పూర్తి చేశారు.

## లబ్దిదారులకు సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షులు ఎన్ గౌతమ్ రావు నగర పార్టీ కార్యాలయంలో లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ సోమవారం అందజేశారు. అర్హులైన ప్రతి బాధితుడు సీఎం సహాయ నిధినీ ఉపయోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిమాయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు కే నర్సింగ్ ముదిరాజ్ , సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షులు పి ప్రసాద్ , సిటీ ఎగ్జిక్యూటివ్ కే నర్సింగ్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు

IN THE COURT OF HON'BLE IV ADDL JUNIOR CIVIL JUDGE,
RANGA REDDY DISTRICT COURT.
AT L.B. NAGAR
O.S. No. 567 OF 2024
Between:
1. KodipuriSanthosha, W/o Late Kodipuri Ramulu, Aged about 33 years, Occ: House wife, R/o H. No. 1-76/2, Bhairapur Village, Veldanda Mandal, Nagarkarnool District, Telangana. Pin Code, 509360. 2. Kodipuri Sandeep kumar S/o Late KodipuriRamulu, Aged about 19 years, Occ: Student, R/o H. No. 1-76/2, Bhairapur Village, Veldanda Mandal, Nagarkarnool District, Telangana. Pin Code, 509360. 3. KodipuriAnjamma W/o Kodipuri Chennaiah, Aged about 64 years, Occ: House wife, R/o H. No. 1-76/2, Bhairapur Village, Veldanda Mandal, Nagarkarnool District, Telangana. Pin Code, 509360. 4. KodipuriChenaiah S/o Late Kodipuri Jangaiah, Aged about 75 years, Occ: Agricultuer, R/o H. No. 1-76/2, Bhairapur Village, Veldanda Mandal, Nagarkarnool District, Telangana. Pin Code, 509360. ..... Plaintiffs
AND
1. The Tahsildar, MRO Office, Balapur Mandal Ranga Reddy District.
2. All Concerned. ... Defendants
Whereas the above named plaintiffs are filed the above case to declare the plaintiffs are the successors and only legal heirs of deceased late Sri,Late K. Ramulu, S/o K. Chennaiah, andthe above matter is posted on 009-09-2024 forappearance of any persons for objections. The Hon'ble court was pleased to direct to take out notice through paper publication. Hence, take notice as the case is posted on 09-09-2024 at 10.30 A.M, Kindly appear in persons or through your counsel on the said case date.
SUIT SCHEDULE PROPERTY
All that piece and parcel of the land Plot bearing No. 48, land admeasuring area 60 sq. yards or equivalent to 50.16 sy. Mtrs, in Survey No. 117, situated at Badangpet village, Balapur Revenue Mandal, Ranga Reddy District. Under Badangpet Municipal corporation, within the jurisdiction in Ranga Reddy Dist. and bounded for entire land by; East: PLOT NO. 63; West : 20' WIDE ROAD; South: PLOT NO. 49; North: PLOT NO. 47;
// by order of the court//
Sd/- DURGAPURAMVIJENDER, Advocate,
H.NO. 8-1-15/27, Padma nagar, karmanghat,
saroornagar, Hyderbad-500079, TS.
ph.No. 9581065399.

IN THE COURT OF HON'BLE IX ADDITIONAL CHIEF JUDGE COURT,CITY CIVIL COURTS COMPLEX, AT HYDERABAD
O.S. No. 383 OF 2024
Between:
Mr.Arun Kumar Jayachandran
And four others. ...PLAINTIFF
And
The Tahsildar,
And All Concerned ...DEFENDANTS.
To,
All Concerned. ...Defendant No.2
Please take notice that the Plaintiffs have filed the above suit O.S. No. 383 of 2024 for Declaration of legal heirs to declare the Plaintiffs as legal heirs of deceased namely Late Jayachandran Andavar who was the original owner of the suit schedule property i.e. house bearing No. 18-4-143, admeasuring 856 Sq Yards, situated at Kalvagadda, Hyderabad and bounded by North: 23' Wide Road, South: H.No. 18-4-143/A/52/1, of Mr. Shyam Sundar, East: 16" Wide Road and H.No.18-4-143/A/41 of Smt. Seema Vaishanavi, West: H.No.18-4-143/A/1 of Mr. Purushottam and the matter posted for any claims/objections from any concern. Hence if any person(s) is/are having any claims/objections they may appear before this Hon'ble Court on 30th September 2024 at 10:30 AM either in person or through an Advocate, duly instructed by you with all relevant documents, failing which the matter will be decided against you on merits. Hence this Notice.
(BY ORDER OF THE HON'BLE COURT)
K.SRILATHA
ADVOCATE

## ప్రజావాణి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి : డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి






హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి నగరం నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి డిప్యూటీ మేయర్ జిహెచ్ఎంసి ఉన్నతాధికారులతో కలిసి విజ్ఞప్తులను స్వీకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఆయా అధికారులకు సమస్య పరిష్కారానికి సూచనలు చేశారు. ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా నాలుగు విన్నపాలు రాగా సంబంధిత అధికారులకు పరిష్కారానికై పంపించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ఆయా విభాగాల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఎలాంటి జాప్యం లేకుండా సమస్యను పరిష్కరించి సంబంధిత అర్జీదారులకు తెలియజేయాలని, పరిష్కారం కానట్లయితే అందుకు గల కారణాలు లిఖిత పూర్వకంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు.

జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 26 విన్నపాలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ 14, రెవెన్యూ 3, ఎల్.డబ్ల్యూ.ఎస్, లేక్స్, హౌసింగ్, ఎలక్ట్రికల్,ఎలక్షన్స్, ఫైనాన్స్, సి.ఎం.ఓ.హెచ్, వెటర్నరీ, ఇంజనీరింగ్ విభాగాలకు ఒక్కొక్కటి చొప్పున విన్నపాలు వచ్చాయని తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను జాప్యం లేకుండా తక్షణమే పరిష్కరించాలని అక్కడే ఉన్న సంబంధిత అధికారులకు సూచించారు.

జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 49 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి 24, సికింద్రాబాద్ 11, శేరిలింగంపల్లి 8, చార్మినార్ జోన్ లో 4, ఎల్బీనగర్ జోన్ లో 2 అర్జీలు రాగా, ఖైరతాబాద్ జోన్ లో ఎలాంటి ఫిర్యాదులు రాలేదు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు నళిని పద్మావతి, సత్యనారాయణ, రఘు ప్రసాద్, చంద్రకాంత్ రెడ్డి, అడిషనల్ సిసిపి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

**లింగంపల్లి రైల్వే బ్రిడ్జి వద్ద వరద నీటిని పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలిపారు. శేరిలింగంపల్లి డివిజన్ లోని లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద రూ. 4 కోట్ల అంచనావ్యయంతో నిధులతో బాక్స్ కల్వర్ట్ మరియు వరదనీటి కాలువ నిర్మాణ పనులను చేపట్టడం జరిగినదని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరలోనే చేపడుతామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. లింగంపల్లి అండర్ బ్రిడ్జి నీటితో నిండిపోవడంతో సోమవారం స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ వర్షం పడుతున్న ప్రతి సారి లింగంపల్లి అండర్ బ్రిడ్జి నీటితో నిండి పోవడం వలన పరిసర ప్రాంత ప్రజలకు, వాహన దారులకు ,ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని,ఈ సమస్యను పరిగణలోకి తీసుకుని శాశ్వత పరిష్కారం చేపట్టడానికి గాను ,శాశ్వత పరిష్కారం దిశగా అండర్ బ్రిడ్జి నుండి వరద నీటి కాల్వ బాక్స్ కల్వర్ట్ నిర్మాణం పనులు చేపడుతున్నామని తెలిపారు.పనులలో వేగం పెంచి త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఈఈ ప్రసాద్ , డీఈ రమేశ్, ఏఈ భాస్కర్, మాజీ కౌన్సిలర్ విరేశం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జనార్దన్ రెడ్డి, యాదగిరి గౌడ్, చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, గోపాల్ యాదవ్, రవి యాదవ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## గండిపేటను సందర్శించిన జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): భారీ వర్షాల నేపథ్యంలో ఉస్మాన్ సాగర్ జలాశ యాన్ని జలమం డలి ఈడీ మయాంక్ మిట్టల్ సోమవారం నాడు సంద ర్శించారు. ఈ సంద ర్భంగా ఈడీ జలాశయం గురించి పలు వివరాలు అడగగా, ఇది వంద సంవత్సరాల చరిత్ర కలిగిన మానవ నిర్మిత కట్టడమని, దీని గేట్లు ఆటోమేషన్ లో కాకుండా ఇప్పటికీ మ్యాన్యువల్ పద్ధతిలోనే నిర్వహిస్తామని అధికారులు వివరించారు. అలాగే ఇప్పటి వరకు కురిసిన వర్షాలతో జలాశయంలోకి ఇన్ ఫ్లో వివరాలతో పాటు అక్కడి ప్రస్తుత పరిస్థితిని ఈడీ అడిగి తెలుసున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఈడీ మయాంక్ మిట్టల్ సంబంధిత అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి కలెక్టర్ శశాంకతో పాటు జలమండలి సీజీఎం రవీందర్ రెడ్డి, జీఎం డేవిడ్ రాజ్, రెవిన్యూ, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ సారథిగా పేదల ఎదుగుదలకు బాటలు వేసిన మహనీయుడు వై.యస్. ఆర్ : డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సంక్షేమ సారధిగా పేదల ఎదుగు దలకు బాటలు వేసిన మహనీయుడు ఆ దివంగత నేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి అని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. సోమ వారం నిజాంపేట్ ముని సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ ఏనుగుల బొమ్మ వద్ద దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్పొరేటర్లు బాలాజీ నాయక్, సురేష్ రెడ్డిలతో కలిసి మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రానికి మాజీ సీఎం డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి భౌతికంగా దూరమైనా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబాశివా రెడ్డి, నీరుడు యాదగిరి, స్వామి, స్టాలిన్ రెడ్డి, వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు, వైయస్ (వెంకటేశ్వరులు), నారాయణ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆర్ కె, ఏవి రెడ్డి, రవీందర్ రెడ్డి,రజిని కాంత్, అజయ్ వర్మ, మధుకర్ రెడ్డి, బలరామ్, కృష్ణ, నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన మహానాయకుడు వైఎస్సార్ : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన మహా నాయకుడు, ప్రజల వద్దకు ఎన్నో సంక్షేమ పథకాల తెచ్చిన ఆద్యుడు డా.వైఎస్ రాజశేఖరరెడ్డి అని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. సోమవారం దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద ఆ మహానేత చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహానేత వైఎస్సార్ సేవలను కొనియాడారు. ఆరోగ్య శ్రీ, ఫీజు రీఎంబర్స్మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ అనేక సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాలను గెలిచిన మహానేత వైస్సార్ అని కొనియాడారు. సమకాలీన రాజకీయాల్లో వైస్సార్ లోటు తీరనిదని అన్నారు. వైస్సార్ ఆశయాల సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి శ్రీనివాస్ గౌడ్, బొబ్బ రంగారావు, బుచ్చిరెడ్డి, కూన రఘు గౌడ్, చౌద శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, పండరి, ఆర్.లక్ష్మి, పూలమ్మ, యాము, బలరాం, విజయ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## శక్తినగర్ కాలనీ అధ్యక్షులుగా అబ్బనగోని అజయ్‌యాదవ్

- హోరా హోరీ ఎన్నికల్లో అజయ్‌యాదవ్ ఫ్యానల్ విజయం
- అధ్యక్ష, కార్యదర్శులుగా అజయ్ యాదవ్, ఎండి ఖాదర్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని శక్తినగర్ కాలనీ సంక్షేమ సంఘానికి జరిగిన ఎన్నికలు హోరా హోరీగా సాగాయి. 14 సంవత్సరాల తరువాత జరిగిన ఈ ఎన్నికల్లో అబ్బనగోని అజయ్ యాదవ్ ఫ్యానల్ ఘన విజయం సాధించింది. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా అబ్బనగోని అజయ్ యాదవ్ ప్రత్యర్ధి ఎం. శేఖర్‌రెడ్డి మీద 30 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అడ్వకేట్ కమీషనర్ బి. గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా అబ్బనగోని అజయ్ యాదవ్, వైస్ ప్రసిడెంట్‌గా వంగాల రామ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎండి ఖాదర్, కోశాధికారిగా కిష్టయ్య, సంయుక్త కార్యదర్శిగా డి. శ్రీనివాస్‌రెడ్డి, ఇసి మెంబర్స్‌గా వాకిటి శ్రీనివాస్‌రెడ్డి, పొడిశెట్టి సత్యనారాయణ, మద్ది యాదగిరిరెడ్డి, ఏ. సుధాకర్‌రెడ్డి, మస్నా శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు అబ్బనగోని అజయ్‌యాదవ్ మాట్లాడుతూ కాలనీ వాసులు తమపై నమ్మకంతో కాలనీ ఎన్నికల్లో గెలిపించినందుకు వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని, కాలనీలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కార్పోరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. కాలనీ నూతన కమిటి సభ్యులమంతా ఏకతాటిపై కాలనీ వాసుల సహకారంతో కాలనీని అన్నివిధాలుగా అభివృద్ధి చేయడం కోసం పని చేస్తామని హామీ ఇచ్చారు. తమపై నమ్మకంతో తమను గెలిపించిన కాలనీ వాసులకు నూతన కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మార్పీఎస్ మందకృష్ణ ను సన్మానించిన నాగులూరి సాయిబాబా



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సోమవారం రోజున మందకృష్ణ, ప్రముఖ పారిశ్రామికవేత్త నాగులూరి సాయిబాబాను చిలకలగూడాలోని తన నివాసంలో కలిసి ఎస్సీ వర్గీకరణ సాధించిన సందర్భంగా నాగులూరి సాయిబాబా మందకృష్ణ ను సన్మానించారు. అదే విధంగా గత 30 సంవత్సరాలు నుంచి ఎస్సీ వర్గీకరణకు తన వంతు సహాయ సహకారాన్ని అందించినందుకు మంద కృష్ణ సాయిబాబా ప్రజాక్షేత్రంలో రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకత్వం పూర్తి సహకారాలు అందిస్తానని తెలియజేస్తున్నాను అని మందకృష్ణ అన్నారు.

## ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి



కాప్రా,మేజర్‌న్యూస్ : కాంగ్రేస్ ప్రభుత్వం ప్రకటిం చిన ఆరు గ్యారం టీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కాప్రా సర్కిల్ కార్యాలయం వద్ద దర్నా నిర్వహించారు. ఈ సంధర్బంగా సిపిఎం పార్టీ కాప్రా కార్యదర్శి జి శ్రీనివాసులు మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా మోసం చేస్తుందన్నారు. కేవలం ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతా హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యింద న్నారు.దివ్యాంగులకు నాలుగు వేల నుండి ఆరు వేలకు పెంచి ఇస్తామని చెప్పి నేటి వరకు అమలు చేయక పోవటం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే పెద్ద ఎత్తున దర్నాలు,ర్యాలీలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఆనంతరం కాప్రా సర్కిల్ ఉప కమీషనర్ జగన్ కు మెమెరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి హెచ్ ప్రసాద్,కేవిచారి, శివనారాయణ, వెంకట్,సఫియా, నాయకులు ఎంఎస్ రావు,జీవిరావు, లక్ష్మీనారాయణ, సుభాషిణి,లావణ్య,వినోద,కళ,లక్ష్మీ,సుగుణ పాల్గోన్నారు.

# లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## అంబీర్ చెరువు అవుట్ లెట్ పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రజలు అందరూ వర్షకాలంను దృష్టిలో పెట్టుకొని అప్రమాత్రంగా ఉండలని, అత్యవసర పరిస్థితి తప్ప ఇంటి నుండి బయటకు రావొద్దు అని, ప్రతి ఒక్కరు కనీస స్వీయ రక్షణ చర్యలు పాటించాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ అంబిర్ చెరువు ఔట్ లెట్ (తూము) స్థితిగతులను కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి చెరువు ఔట్ లెట్ (తూము) స్థితిగతులను ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అంబిర్ చెరువు పూర్తిగా నిండు కుండల నిండు, ఔట్ లెట్ వద్ద పరిస్థితిని చెరువు కట్ట సామర్థ్యం న ఔట్ లెట్ ద్వారా వెలువడుతున్న నీటి ప్రవాహం ద్వారా చెరువు దిగువున గల కాలనీ లు, లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురి కాకుండా ఇరిగేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. తూము ను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండలని తెలియజేశారు. చెరువు సుందరికరణ, సంరక్షణ, అభివృద్ధి పనులు తుది దశలో ఉన్నవి అని, అంబిర్ చెరువు సుందరికరణ, సంరక్షణ, అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుంది అని చెప్పారు. అదేవిధంగా చెరువు సుందరికరణ లో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ , మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ నిర్మాణం అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం ,పునరుద్దరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపట్టడం జరిగింది అని అన్నారు. చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ (కంచె) నిర్మాణం చెరువు యొక్క అలుగు నిర్మాణము చెరువు సుందరికరణ పనులు చేపట్టాం అని తెలియజేశారు.

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ,వాతావరణ శాఖ సూచన ల మెరకు అప్రమత్రంగా ఉండలని సూచించారు. ప్రజలు, ప్రతి కాలనీ వాసులు, తమ ఇండ్ల నుంచి ఎవరు బయటకి రావొద్దు అని, అత్యవసరం తప్పితే ఎవరు బయటకి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ ,మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన , వెంటనే సంబంధిత అధికారులకు, మా కార్యాలయంకు సంప్రదించవల్సిందిగా అన్నారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై జిహెచ్ఎంసి అధికారులు మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ ,డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయినేనీ చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, జోగిపేట భాస్కర్, నర్సింహ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అందాలను మెరుగులు దిద్దుకునేందుకు రకరకాల ప్రయోగాలు చేస్తున్నారు -సినీ నటి అనన్య నాగళ్ళ



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రతీ ఒక్కరూ అందాన్ని మెరుగులు దిద్దేందుకు ప్రయత్నిస్తున్నారు. సినీ సెలబ్రిటీలు మాత్రమే కాదని ప్రస్తుత సోషల్‌యుగంలో ప్రతీ ఒక్కరు తమ అందాలను మెరుగులు దిద్దుకునేందుకు రకరకాల ప్రయోగాలు చేస్తూనే ఉన్నారని సినీ నటి అనన్య నాగళ్ళ అన్నారు. సోమవారం గచ్చిబౌళిలో నూతనంగా ఏర్పాటు చేసిన రిదా రేడియన్స్ స్కిన్ హెయిర్ క్లినిక్‌ను ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకప్పుడు అందానికి అడ్వాన్సడ్ ట్రీట్‌మెంట్లు కావాలంటే ముంబై, బెంగళూరు, ఢిల్లీ నగరాలకు వెళ్ళేవారని కానీ ఇప్పుడు హైదరాబాద్‌లోనే అంతర్జాతీయ స్థాయి చికిత్సలు అందుబాటులో ఉంటున్నాయని అన్నారు. ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్‌తో పాటు పలు ప్లాట్‌ఫామ్‌లలో ఉన్న చాలా మంది ఇప్పుడు సినీ సెలబ్రీటీలకు ధీటుగా రీల్స్ చేస్తూ ఆకట్టుకుంటున్నారని వారందరూ మరింత అందంగా కనిపించేందుకు స్కిన్ క్లినిక్‌లకు బారులు తీరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రిదా రేడియన్స్ సీఈవో సయ్యద్ కరిష్మా, ప్రముఖ యాంకర్ సునైన, నటుడు రాజేష్, డాక్టర్ శృతి, సీమాఖాన్ తదితదరులు పాల్గొన్నారు.

## ప్రమాదాన్ని నివారించిన కార్పొరేటర్

**- లోతట్టు ప్రాంతాల్లో పర్యటన - ఎడతెరిపిలేని వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - అత్యవసరమైతేనే బయటకు రావాలి**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : భారీగా కురుస్తున్న వర్షాలతో ప్రజలను అప్రమత్తం చేసేందుకు కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి గౌడ్, సీనియర్ నాయకులు రామన్ గౌడ్ లు సోమవారం లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. డివిజన్లోని స్ట్రీట్ నెంబర్ వన్ లో ఉన్న పైప్ లైన్ బస్తీలో అపార్ట్మెంట్ గోడ కూలి, భారీ ప్రమాదం జరిగే అవకాశం ఉండడంతో కార్పొరేటర్ దంపతులు ప్రజల ఫిర్యాదు మేరకు ఆ ప్రాంతాన్ని సందర్శించారు. గోడ కూలితే జరిగే ప్రమాద తీవ్రత ను ముందే ఊహించి, మున్సిపల్ అధికారులతో మాట్లాడారు. జెసిబి ని తెప్పించి గోడను కూల్చి ప్రమాదాన్ని నివారించారు. అపార్ట్మెంట్ వాసులు గోడను పునర్ నిర్మించేటప్పుడు బస్తీ ప్రజలు ఇబ్బందికి గురికాకుండా, పక్కనే ఉన్న నాలా కంటే ఎత్తుగా నిర్మించుకోవాలని వారికి సూచించారు. అనంతరం హైదర్గూడా, వై జంక్షన్ ప్రాంతాలలో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. లోతట్టు బస్తీలను సందర్శించి వారి కష్టసుఖాలను విచారించారు. మున్సిపల్ ఎమర్జెన్సీ టీంలు లోతట్టు ప్రాంతాల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు. వాతావరణ హెచ్చరికలతో మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ,ప్రజల అవసరమైతేనే బయటికి రావాలని విజ్ఞప్తి చేశారు. నాలా పరిసర ప్రాంత బస్తీలు వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందువల్ల సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. జలమండలి, మున్సిపల్ అధికారులు నిరంతరం చేస్తున్న హెచ్చరికలను గుర్తించాలని తెలిపారు. చెట్లు, విద్యుత్ స్తంభాలు, డ్రైనేజీ, మ్యాన్ హొల్స్ వంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. చిన్నపిల్లలను ఎట్టి పరిస్థితుల్లో బయటకు పంపవద్దని పెద్దలకు తెలిపారు. తాగునీరు కలుస్తమయ్యే అవకాశం ఉన్నందున వేడి చేసుకుని తాగాలని సూచించారు. ఎటువంటి ఆపద వచ్చిన తమను, తమ పార్టీ కార్యకర్తలను సంప్రదించవచ్చునని చెప్పారు. తాము డివిజన్ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పాత ఇండ్లు కూలే అవకాశము ఉన్నందున వాటిని ఖాళీ చేయాలని జాగ్రత్తలు తెలిపారు. ప్రజల కోసం తాము రాత్రి పగలు తేడా లేకుండా కండ్లలో వత్తులు పెట్టుకొని డివిజన్లో పర్యటిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జక్కి, హనీష్ ,సుదీర్, నితీష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## యుపిహెచ్‌సిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ బాబురావు తో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. హెల్త్ సెంటర్ డ్యూటీ డాక్టర్ సౌమ్య తో మాట్లాడి అక్కడి పరిస్థితిని సమీక్షించారు. ఎడతెరిపి లేని వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు, జ్వరాలు ప్రబలుతున్న సమయంలో హెల్త్ సెంటర్ లో అందించే మందులు, వసతులు, తదితర సౌకర్యాలు అవసరమైన అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. హెల్త్ సెంటర్ కి వచ్చిన వారితో (రోగులతో) మాట్లాడి వైద్య సేవలు వైద్య సిబ్బంది గురుంచి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సుశీల్ కుమార్, భాస్కర్ రావు, శారద తదితరులు పాల్గొన్నారు.

## తవ్విన రోడ్డుపై డిఎంసీకి ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలుగు అకాడమీ వినాయక మండపం వద్ద మున్సిపల్ అధికారులు రోడ్డును తవ్వి వినాయక విగ్రహ ఏర్పాటుకు ఆటంకం కలిగించడంపై డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్, ఏ ఎం ఓ హెచ్ డాక్టర్ హేమలత లకు డివిజన్ బిజెపి నాయకులు ఫిర్యాదు చేశారు. ఖైరతాబాద్ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ నర్సింగ్ గౌడ్, హిమాయత్ నగర్ డివిజన్ కన్వీనర్ మల్లేష్ ల ఫిర్యాదు మేరకు అధికారులు నేడు రోడ్డును శుభ్రం చేసి విగ్రహ ఏర్పాటుకు ఆటంకం లేకుండా చూస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. వినాయక చవితి సమీపిస్తున్న తరుణంలో కనీస అవగాహన లేకుండా విట్టల వాడి బస్తి సమీపంలోని తెలుగు అకాడమీ వద్ద వినాయక మండపానికి ఆటంకం కలిగేలా అధికారులు రోడ్డు తవ్వడం సరైనది కాదన్నారు. దీనివల్ల భక్తుల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండపం అధ్యక్షులు సత్యనారాయణ లాల్, వేణు, సాయినాథ్ గౌడ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## చంపాపేట్‌లో దివంగత వైయస్సార్ వర్ధంతి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :దివంగత నేత ప్రజల మనిషి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ఆర్ 15వ వర్ధంతి సందర్భంగా కర్మన్ ఘాట్ వైయస్సార్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఇట్టి కార్యక్రమంలో చంపపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోయలకొండ సునీల్ కుమార్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, గోపాల్ ముదిరాజ్ ,ఈపూరి బద్రీనాథ్ ,ఎలుగని ఉమేష్ గౌడ్, నాగరాజు గుప్తా, మూల విజయ్ గౌడ్, బత్తుల శ్రీనివాస్ రెడ్డి ,లక్ష్మణ్ యాదవ్, జంగయ్య గౌడ్ మహిళా నాయకురాలు యాదమ్మ ,బండి సురేందర్, లక్ష్మణ్ రెడ్డి, గణేష్ నాయక్ ,కోయల కొండ శివకృష్ణ ,ముత్యాల మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్‌కు డాక్టరేట్



హైదరాబాద్ /మేజర్ న్యూస్ : రాష్ట్రంలో అనేక విద్యార్థి ఉద్యమాలకు మరియు సామాజిక ఉద్యమాలకు నాయకత్వం వహించి పేద విద్యార్థులు అభ్యున్నతి కోసం పాటుపడిన సోషల్ యాక్టివిస్ట్ చంటి ముదిరాజ్ కు సోషల్ సర్వీస్ విభాగంలో డాక్టరేట్ పట్టా పొందారు. చంటి ముదిరాజ్ ఎన్నో సంవత్సరాలుగా ఎన్జీవోలో పనిచేస్తూ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించి డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యు.ఎస్.ఎచంటి ముదిరాజ్ చేసిన సంఘ సేవ, సామాజిక సేవకు గుర్తించిన డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యు.ఎస్.ఎ విశ్లేషించి గౌరవప్రదంగా ఆయనకి డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు.. హైదరాబాదులో సోమవారం జరిగిన కార్యక్రమంలో చంటి ముదిరాజ్ కు డాక్టరేట్ అందించారు.సామాజిక సేవలో ఎప్పుడూ ముందుండే చంటి ముదిరాజ్ ప్రతి ఒక్కరికీ మానవ దృక్పథంలో తనవంతు సాకారం చేస్తూనే ఉంటారు. అటు ఆర్టీఐ సంస్థతో విధ్యారులకు విద్య పరంగా, ప్రజలకు, మహిళలకు అనేక రంగాల్లో సహాయాలు అందిస్తున్నారు. ఇవన్నీ గమనించిన డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యు.ఎస్.ఎ(%ఖూూా%) విశ్లేషకులు దాదాపు 3 సం"లు విశ్లేషించి గౌరవప్రదంగా ఆయనకి డాక్టరేట్ పట్టాకు సరైన అర్హుడని ప్రకటించారు%ొా% హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన స్నాతకోత్సవం పట్టాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన సేవలను గుర్తించి డాక్టరేట్ ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ అవార్డు పొందడం పట్ల ఆయన అభిమానులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్,ఆర్టీఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సురాస్రవంతి,కిషోర్ వర్మ,సృజన,గుండెల రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జలమండలిలో 13 మంది ఉద్యోగులు పదవీ విరమణ

**ముఖ్య అతిథిలుగా పాల్గొన్న ఈ డి మయాంక్ మిట్టల్ ,ఎండి అశోక్ రెడ్డి**



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):జీవితంలో పదవీ విరమణ అనేది ఒక ముఖ్యమైన ఘట్టమని ఎండీ అశోక్ రెడ్డి అన్నారు. జలమండలి పరిధిలో పనిచేస్తున్న ముగ్గురు జనరల్ మేనేజర్లు సహా.. 10 మంది ఉద్యోగులకు పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. ఖైరతాబాద్ లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. జలమండలి లాంటి అత్యవసర సేవల విభాగంలో పనిచేసిన వారికి కుటుంబసభ్యులతో సమయం గడిపే అవకాశం చాలా తక్కువగా ఉంటుందన్నారు. ఉద్యోగ రీత్యా కుటుంబ సభ్యులతో గడపలేని వాళ్లు.. రిటైర్మెంట్ తర్వాత ఆ లోటును పూడ్చుకోవచ్చన్నారు.



జలమండలి ఈడీ మాట్లాడుతూ.. జలమండలిలో సుదీర్ఘంగా సేవలు అందించి పదవీ విరమణ పొందిన అందరికీ భవిష్యత్తులో మరింత సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.అనంతరం పదవీ విరమణ పొందిన వారిని అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, జీఎం సరస్వతి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- వృద్దులు, పిల్లలు బయటకు రాకుండా చూసుకోవాలి
- అధికారుల సూచనలు, సలహాలు పాటించాలి
- వనస్థలిపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మాయాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు పాటించడం అవసరం దృష్ట్యా నాలాలు, మ్యాన్ హోళ్ల సమీపానికి దయచేసి వెళ్లకూడదని వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మాయాదవ్ తెలిపారు. వృద్దులు, మహిళలు, పిల్లలను బయటకు పంపవద్దని, చెరువులు, కుంటలు, వాగుల వద్ద వరద ప్రవాహం ఎక్కువగా ఉంటున్న ప్రాంతాల వైపు వెళ్లకుండా ఉండే విధంగా చూడాలని సూచించారు. తడిసిన కరెంటు స్థంభాలను ముట్టుకోరాదని, తడిసిన చేతులతో స్టార్టర్లు, కానీ మోటార్లు కానీ ముట్టుకోరాదన్నారు. విద్యుత్ లైన్‌లకు తగులుతున్న చెట్లను తాకరాదని తెలిపారు. విద్యుత్ లైన్‌కు చెట్ల కొమ్మలు తగిలితే సంబందిత అధికారికి తెలియజేయాలన్నారు. పార్కులలో, స్టేడియంలలో విద్యుత్ స్థంభాలు ముట్టుకోరాదన్నారు. ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డులు తడిచేత్తో ముట్టుకోవద్దని ఆయన సూచించారు. కరెంటుకు సంభందించిన వస్తువులు తడి చేతులతో ముట్టుకోవడం లాంచి చర్యలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకుండా చూసుకోవాలన్నారు. అధికారుల సూచనలు, సలహాలు పాటిస్తు జాగ్రత్తలు పాటించి సురక్షితంగా, ఆరోగ్యంగా ఉండాలని ఈ సందర్భంగా కుట్ల నర్సింహ్మా యాదవ్ ఆకాంక్షించారు. అత్యవసర పరిస్థితిల్లో ఎమర్జెన్సీ హెల్ప్ లైన్ 91821430౦నెంబర్‌ని సంప్రదించాలని ఆయన తెలిపారు.

## మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకుడు నాగులూరి సాయిబాబా



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ మాజీ స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాగులూరి సాయిబాబా సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం చిలకలగూడాలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జలంధర్ రెడ్డి, అంజి దేవుడి వెంకట్, శంకర్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో టి.ఎన్.జి.ఓ స్కూల్ ఏడ్యుకేషన్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃటి.ఎన్.జి.వోస్.యూనియన్ స్కూల్ ఏడ్యుకేషన్ డిపార్టుమెంట్ హైదరాబాద్ జిల్లా యూనిట్ ప్రెసిడెంట్ కె.ఆర్. రాజ్‌కుమార్,జిల్లా కార్యదర్శి ఎం. భాస్కర్,అసోసియేట్ ప్రెసిడెంట్ వి. దేవిడ్,కోశాధికారి ఎస్.డి. ప్రేమ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో సోమవారం గన్‌ఫౌండ్రిలోని హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ప్రాంగణంలో బోనాల ఉత్సవాల సంబరాలు అంబరాన్ని తాకాయి. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా టి.ఎన్.జి.ఓ.రాష్ట్ర లధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజిబ్ హుస్సేనీ (ముజీబ్),టి.జి.ఓ.రాష్ట్ర ప్రదాన కార్యదర్శి సత్యనారాయణ,టిఎన్‌జిఓ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకట్,హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి,నేతలు వెంకటేష్, కొండల్ రెడ్డి,ఉమాదేవిరెడ్డి,శైలజా,బి. శంకర్,గీతా, మురళి, కృష్ణా యాదవ్,అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి,టాస్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.సుకేషిణి,అసిస్టెంట్ కమీషనర్ నర్సింగ్‌రావు, జాహంగీర్, నరేష్, వైదిక్,విక్రమ్‌కుమార్,నరేష్,బాలాజీ గోస్వామి,జాంగీర్,మహహ్మద్ వహీద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను యూనిట్ ముఖ్య నేతలు కె.ఆర్.రాజ్‌కుమార్,ఎం.భాస్కర్,వి.డేవిడ్‌లు కల్సి ప్రత్యేకంగా సత్కరించి,అభినందనలు తెలియజేశారు. అనంతరం భక్తులందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## బౌద్ధనగర్‌లో ఘనంగా పవన్ కళ్యాణ జన్మదిన వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఏపీ ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 56వ జన్మదినోత్సవం పురస్కరించుకొని సోమవారం రోజున బౌద్ధనగర్‌లోని అన్నపూర్ణమెస్ వద్ద పవన్ కళ్యాణ్ అభిమానులు కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రవి ప్రసాద్ గౌడ్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విచ్చేసారు. శివాజీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శ్రీను, రాజు, సన్నీ, సాయి, బాచి మరియు దత్తు, శ్యామ్, విశ్వనాథ్, చిన్న, సురేష్, సత్యనారాయణ ముదిరాజ్, తదితర పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లిలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ నియోజకవర్గంలోని డివిజన్ లలో జెండా ఆవిష్కరణలు , కేక్ కటింగ్ లు చీరల , దుప్పట్ల పంపిణీ , రక్తదానం, అన్నదానం కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ రాజకీయంగా ఎన్నో వడుదుడుగులు పడుతూ సొంత ధనముతో పార్టీని నడిపించి ప్రజా సేవలు చేసి ప్రజలకు చేరువై ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారని అన్నారు. అదేవిధంగా పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత మొట్టమొదటిగా పుట్టినరోజు చేసుకుంటున్న సందర్భంగా తన తరపున కూకట్ పల్లి నియోజకవర్గ జనసైనికులు , వీరమహిళలు తరపున శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ కోఆర్డినేటర్లు, పలు డివిజన్ ప్రెసిడెంట్లు, జన సైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ ప్రదాత డా వై.యస్. రాజశేఖర్ రెడ్డి : కొలన్ శ్రీనివాస్ రెడ్డి





నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆరోగ్యశ్రీ ప్రదాత, పేద బడుగు బలహీన వర్గాల గుండెల్లో చిరస్థాయిగా నిలచిపోయిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు, కాంగ్రెస్ నాయకులు డా. వై ఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొలన్ శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు. సోమవారం డా వై.యస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ బస్ స్టాప్ శ్రీ అభి ఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద, ప్రగతి నగర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద వైయస్సార్ చిత్రపటం, విగ్రహానికి పూలమాలలు వేసి వారికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏనుగుల మధుసూదన్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, ప్రవీణ్ రెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాస్, బాలకృష్ణ, శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, రఘు, గౌస్,ప్రశాంత్ రెడ్డి,గిరీష్, మహేష్, ఆది రెడ్డి, రామానాయుడు, రామకృష్ణారెడ్డి, రమణ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఏ వి రెడ్డి సాంబశివారెడ్డి, మధుసూదన్ రెడ్డి, సరిత రెడ్డి, రమా పాల్గొన్నారు.

## గణేశ్ నవరాత్రులపై నిర్వహించిన జిహెచ్ఎంసి అధికారుల సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్లు

మొదటిపేజీ తరువాయి...

సోమవారం ఎల్బీనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ 4 కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి గణేష్ మండపాల వద్ద నిర్వాహకులకు సమస్య తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. రహదారుల మీద చెట్ల కొమ్మలు తొలగించాలని, రోడ్ల గుంతలను మరమ్మతులు చేయాలన్నారు.మండపాల వద్ద శానిటేషన్ పనులను మరియు డ్రైనేజ్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు.విద్యుత్ శాఖ అధికారులు మండపాల వద్ద ఎటువంటి ప్రమాదం జరగకుండా తగ్గిన జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు, జిహెచ్ఎంసి పరిధిలో ఏర్పాటు చేసిన తాత్కాలిక కొలనులలో గణేష్ ప్రతిమలను నిమజ్జనం చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, నిమర్జనానికి వచ్చే భక్తులకు తగిన ఏర్పాట్లు చేయాలని ఎప్పటికప్పుడు నిమర్జనం వ్యర్థాలను తొలగిస్తూ సానిటేషన్ చేయాలని అధికారుల సమావేశంలో కార్పొరేటర్ వెల్లడించారు. ఈ సమావేశంలో లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, హస్తినపురం డివిజన్ కార్పొరేటర్ సుజాత నాయక్, ఎల్బీనగర్ సర్కిల్ 4 డీ.సీ సేవ ఇస్లావత్ వివిధ జిహెచ్ఎంసి విభాగాల అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు, జలమండలి అధికారులు, ఎలక్ట్రిసిటీ అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మొట్టమొదటి ఎరయా ఫర్టిలిటీ సెంటర్ ప్రారంభం



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఎరయా ఫర్టిలిటీ హైదరాబాద్‌లో తన కొత్త అత్యాధునిక ఐ పి ఎఫ్ సెంటర్‌ను ప్రారంభించింది. ఈ సౌకర్యాన్ని మల్కాజ్ గిరి నియోజకవర్గ – లోక్ సభ సభ్యుడు ఈటల రాజేందర్ మరియు ఎరయా ఫర్టిలిటీ డైరెక్టర్ డాక్టర్ ఐశ్వర్య నుపూర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. కాళీ ప్రసాద్ రావు , ఇండియన్ మెడికల్ అసోసియేషన్, తెలంగాణ అధ్యక్షుడు మరియు ఇతరులు పాల్గొన్నారు. ఈ కొత్త కేంద్రం అత్యున్నత ప్రమాణాలు, ప్రోటోకాల్స్, మరియు విధానాలతో పాటు అధునాతన వైద్య మౌలిక సదుపాయాలను కలిగి ఉంది, ఇందులో ఓ టి, ఐ యు ఐ మరియు ఐ వి ఎఫ్ ల్యాబ్‌లు మరియు రోగులకు వ్యక్తిగత సంరక్షణ అందుబాటులో ఉన్నాయి. ప్రముఖ ఫర్టిలిటీ నిపుణులతో, ఎరయా ఫర్టిలిటీ మహిళలు మరియు పురుషుల కోసం సమగ్ర ఫర్టిలిటీ పరీక్షలను, ఐ యు ఐ మరియు ఐ వి ఎఫ్ వంటి అధునాతన గర్భాధాన విధానాలను, పూర్వ సంయుక్త జన్యుపరీక్ష మరియు ఎగ్, ఎంబ్రియో, మరియు స్పెర్మ్ ఫ్రీజింగ్ వంటి భద్రతా ఎంపికలను, అలాగే పి ఆర్ పి మరియు స్టెమ్ సెల్ థెరపీని అందిస్తోంది.

మా సమగ్ర దృక్పథం ఆధునిక వైద్య సాంకేతికతను ప్రతి రోగి ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా వ్యక్తిగత సంరక్షణ ప్రణాళికలతో సమన్వయం చేస్తుంది. మేము ఆహార మార్గదర్శకాలు, మందులు, వ్యాయామ సూచనలతో పాటు వ్యక్తిగత ఫర్టిలిటీ చికిత్సా ప్రణాళికలు వంటి విస్తృత సేవలను అందిస్తున్నాము. ప్రారంభ సంప్రదింపుల నుండి ఫర్టిలిటీ సంరక్షణ వరకు మరియు ఆ తర్వాత కూడా, ఎరయా ఫర్టిలిటీ మా రోగుల వివిధ అవసరాలను తీర్చడానికి డిజైన్ చేయబడిన పూర్తి స్థాయి సేవలను అందిస్తుంది.కొత్త ఫర్టిలిటీ సెంటర్ ప్రారంభంపై మాట్లాడిన ఎరయా ఫర్టిలిటీ డైరెక్టర్ డాక్టర్ ఐశ్వర్య నుపూర్, 'హైదరాబాద్‌లో మా మొదటి ఫర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభించడం పట్ల మేము అత్యంత సంతోషంగా మరియు గర్వంగా ఉన్నాము. ఎరయా ఫర్టిలిటీ మా రోగులకు అత్యుత్తమ నాణ్యతైన సంరక్షణ మరియు చికిత్సను అందించడానికి కట్టుబడి ఉంది. ప్రపంచ స్థాయి ఫర్టిలిటీ సంరక్షణను అందరికీ అందుబాటులోకి తీసుకురావడం ద్వారా జంటలు పేరెంట్హుడ్‌ను స్వీకరించడంలో సహాయపడే లక్ష్యాన్ని మేము కలిగివున్నాము. మా కొత్త సౌకర్యం అత్యాధునిక సాంకేతికతతో సజ్జమై ఉంది మరియు నిరంతరం కృషి చేసే నిపుణుల బృందం, ఫర్టిలిటీ సర్టిఫైడ్ నర్సులు, ఎంబ్రియాలజిస్టులు మరియు మానసిక మరియు జన్యుపరిశీలన కౌన్సిలర్‌లతో పనిచేస్తుంది. మేము మా రోగులకు వారి పేరెంట్హుడ్ యాత్రలో దయతో, వ్యక్తిగత సంరక్షణతో మరియు అత్యున్నత నూతనతా ప్రమాణాలతో మద్దతు ఇవ్వడానికి ఆసక్తిగా ఉన్నాము' అని అన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు జరిగితే సహించేది లేదు : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కేసీఆర్ ప్రభుత్వ హయాం లో తెలంగాణ రాష్ట్రంలో బస్తీ దవఖానలు ఏర్పాటు చేయడం ద్వారా పేద ప్రజలు తమ ఆరోగ్యాలను కాపాడుకొనే వారిని అలాంటి బస్తి దవఖా నాలను పట్టించుకునే నాధుడు లేడని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఓల్డ్ బోయిన్పల్లి బాలానగర్ బాలాజీ నగర్ డివిజన్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బస్తీ దవఖానాలలో స్థానిక కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి తో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. బస్తి దవఖానాలో ఉన్న రోగులతో కలిసి ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఉన్న వైద్య సిబ్బందితో మాట్లాడి ఆసుపత్రి పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రతి నెలకి 80 నుండి 90 గర్భిణీ స్త్రీలకు డెలివరీలు జరిగేవని అన్నారు. అలాంటిది గత ఎనిమిది నెలలుగా ప్రతి బస్తీ దవఖానలో 20 నుండి 30 మందికి మాత్రమే డెలివరీలు జరగడం బాధాకరమన్నారు. సరైన సమయంలో వైద్యులు ఆసుపత్రికి రాక హాస్పిటల్లో సరైన సిబ్బంది లేక ఒకవైపు పేషెంట్లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. హాస్పిటల్లో పనిచేసే వైద్య సిబ్బందికి విష జ్వరాలు వచ్చే సమయంలో సెలవులు పెట్టుకోవద్దని కోరారు. ప్రభుత్వ దవఖానాలో కావలసిన సదుపాయాలకు తన వంతుగా సహాయం చేస్తానని కానీ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు ఎలాంటి ఇబ్బందులు జరిగిన సహించేది లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.

## ఐఏఎస్, ఐపిఎస్ పరీక్షలు నిర్వహించే యుపిపిఎస్‌సి దొడ్డిదారిన జాతీయ నియామకాలు



హైదరాబాద్ /మేజర్ న్యూస్ : జాతీయ ఐఏఎస్, ఐపిఎస్, ఇతర పరీక్షలు నిర్వహించే యు. పి.పి. ఎస్సీ. కార్యా వర్గం, బోర్డు లో దొడ్డిదారిన జాతీయ నియామకాలు జరు న్నాయని, దీనిపై సుప్రీం కోర్ట్ ఎలా వ్యవహా రిస్తుందో మెజారిటి ప్రజ లు వేచి సృస్తున్నారని పబ్బతి అన్నారు. రాజ్యాంగ విరుద్ధం గా కేంద్ర ప్రభుత్వం ఇలాంటి నీచాలకు పాల్పఫడుతుంటే తాజ్యాంగాన్ని రక్షించాలిసిన దేశ అత్యున్నత న్యాయస్థానం మిన్నకుండడం శోష నియమని పబ్బతి శ్రీకృష్ణ తీవ్రంగా విమర్శించారు. సోమవారం ఆయన లీబర్టిలోని డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద పబ్బతి మాట్లాడుతూ ...రాజ్యాంగంలో స్వయం ప్రతిపత్తి కలిగిన దేశంలోనే అత్యున్నతమైన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలైన ఐ.ఎ.ఎస్,ఐ.పి.ఎస్ ల నియామకాలను నేటి కేందం లోని నాయకత్యం తమకు అనుకూలమైన శక్తులను, వ్యక్తులను దొడ్డిదారిన దేశ అత్యున్నత విభాగల్లోని ఉద్యోగాల్లో నియమించడం అత్యంత ధారుణమనన్నారు. అడ్డదారిలో సర్వీసుల్లోకి వొచ్చిన వారిని వెంటనే తొలగించాలని, కేంద్ర ప్రభుత్వాన్ని పబ్బతి శ్రీకృష్ణ డీమాండ్ చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ఎంతో ప్రాధాన్యత కలిగిన ఉద్యోగాలను ఎలాంటి పరీక్షలు లేకుండా ఒక మోసపూరితమైన దీర్ఘ కాలిక కుట్రలో, వక్రమార్గంలో ఉద్యోగాలను సృష్టిస్తూ, అనుకూలమైన వ్యక్తులను. నియమించడం ద్వారాదీనిపై ఆశాస్రియమైన విధానాలను ప్రతిపక్ష పార్టీల నేతలూ, అన్నింట్లో తల దూర్చే సుప్రీంకోర్టు కూడా మాట్లాడకపోవడం శోచనీయమని. వెంటనే దొడ్డిదారిన నియమించబడ్డ ఉద్యోగాల్లోని వ్యక్తులను తక్షణమే తొలగించాలని మాల మహనాడు డిమాండ్ చేస్తున్నదని.పబ్బతి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చాపకింద నీరులాగా రిజర్వేషన్లను పూర్తిగా తొలగించాలన్న ఆలోచన లో భాగమే ఈ నియామకాలని, ఎస్సీల వర్గీకరణ అశాస్త్రీయమైనదని రాజ్యాంగానికి విరుద్ధమైనదని, శ్రీకృష్ణ గుర్తు చేశారు. తక్షణమే అణగారిన కులాలు మేల్కొనాలని ఆయన దళిత, ఆదివాసి. గిరినులకు పిలుపునిచ్చారు. బిజెపి.కి మాతృ సంస్థ ఆర్ ఎస్ ఎస్ కులగణను వ్యతిరేకచడమంటే దేశ ప్రజలను అవమానించడమే అందుకే అందులోని బహుజన ప్రజలు బయటకు రావాలని, తద్వార రాజ్యాంగాన్ని ప్రజలను ప్రజాస్వామిక వాదులను మానవహక్కుల ను కాపాడుకోవచ్చని మాల మహనాడు విజ్ఞప్తి చేస్తున్నదని కృష్ణ గుర్తు చేశారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.

# దివంగత వైయస్సార్ వర్ధంతి



కూకట్ పల్లి, మేజర్ న్యూస్ :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రిగా దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కొనియాడారు. వైయస్ 15వ వర్ధంతి సందర్భంగా సోమవారం కెపిహెచ్బి కాలనీ బస్టాండ్ లో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో రమేష్ స్థానిక నాయకులతో కలిసి వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సీఎంగా రాజశేఖర్ రెడ్డి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్ వంటి పథకాలతో పేద ప్రజలకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూర్చారన్నారు. కాంగ్రెస్ నాయకుడిగా ముఖ్యమంత్రిగా వైఎస్ చూపిన బాట అందరికీ అనుసరణీయమన్నారు. అంతకుముందు బాలానగర్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన వైఎస్ చిత్రపటానికి కెపిహెచ్బి కాలనీలోని రోడ్ నెంబర్ వన్ లో ఉన్న వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూరజ్ తివారి, నాగిరెడ్డి, తూము వేణు, లక్ష్మయ్య, పుష్ప రెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్, గంధం రాజు, ప్రవీణ్ కుమార్ ,అరవింద్ రెడ్డి, మదుగౌడ్ ,శివ చౌదరి ,బచ్చు మల్లి , చున్ను పాషా, అయాజ్ ,రమణ, అనిల్ ,షకీల్, రమాదేవి, జ్యోతి, రజిత, సంధ్య, జోజమ్మ, భరతమా రేష్మ , తదితరులు పాల్గొన్నారు.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా పాపి రెడ్డి నగర్ లోని రోడ్డు నెంబర్ 11 %దీ% బ్లాక్ వద్ద పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి స్థానికల ఆనంద్ తెట్టబవి ఇతర నాయకులతో కలిసి సోమవారం వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈరెడ్డీ దేవేందర్ రెడ్డి, చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి,ఎడ్ల సంపత్ రెడ్డి,మాయ బాలబర్సయ్య, వంగూరి శరత్ రెడ్డి, జగదీశ్వర్, వెంకట్ రెడ్డి, కుమార్, ఇర్మయ్య, సులోచన, డేవెడ్, రాజు, సురేష్, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఇండియన్ ఆయిల్ ఛైర్మన్‌గా సతీష్ కుమార్‌కు అదనపు బాధ్యతలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్‌గా వీ సతీష్ కుమార్ ఈరోజు అదనపు బాధ్యతలు చేపట్టారు. అక్టోబర్ 2021 నుంచి డైరెక్టర్‌గా మార్కెటింగ్ విభాగంలో తన పాత్రలో కొనసాగుతున్నారు. ఇప్పుడు ఛైర్మన్‌గా కూడా వ్యవహరిస్తారు. అక్టోబరు 2022 నుంచి ఒక సంవత్సరం పాటు డైరెక్టర్ (ఫైనాన్స్) అదనపు బాధ్యతలు నిర్వహించారు. 35 ఏళ్ల కెరీర్‌లో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో సేవలందించారు. కీలక పదవులు నిర్వహించారు. ఇండియన్ ఆయిల్, పెట్రోనాస్ (మలేషియా) జాయింట్ వెంచర్ ఇండియన్ ఆయిల్ పెట్రోనాస్ ప్రైవేట్ లిమిటెడ్‌కి నాన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా, ఇండియన్ ఆయిల్ మారిషస్ లిమిటెడ్ నాన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా పని చేశారు. డైరెక్టర్ (మార్కెటింగ్) హోదాలో ఆయన ప్రకృతి వైపరీత్యాలు, ఇతర అంతరాయాలు సంభవించినప్పుడు వివిధ భౌగోళిక ప్రాంతాలలో పెట్రోలియం ఉత్పత్తులను నిరంతరాయంగా సరఫరా చేశారు. 'నేషన్ ఫస్ట్', 'ఆన్ డ్యూటీ ఆల్వేస్' స్ఫూర్తికి ఉదాహరణ. ఆయన నాయకత్వంలో మార్కెటింగ్ విభాగం గత మూడేళ్లలో అత్యధిక పనితీరును నిర్ధారిస్తుంది. ఇండియన్ ఆయిల్ బ్రాండ్ ఈక్విటీని మెరుగుపరచడంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. దీని కారణంగా ఇండియన్ ఆయిల్ బ్రాండ్ స్ట్రెంత్ ఇండెక్స్ 2023లో 9వ ర్యాంక్‌ను సాధించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయిల్, గ్యాస్ కంపెనీల్లోని టాప్ బ్రాండ్‌లలో 3వ ర్యాంక్‌కు చేరుకుంది. డైరెక్టర్ (మార్కెటింగ్)గా ఆయన నియామకానికి ముందు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు రాష్ట్ర అధిపతిగా ఉన్నారు. రాష్ట్ర అధిపతిగా, ఎల్పీజీ వినియోగదారులకు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డీబీటీఎల్), ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై) వంటి కీలక వ్యాపార కార్యక్రమాలు అమలు చేయడంలో కీలక పాత్ర పోషించారు. సతీష్ కుమార్ మెకానికల్ ఇంజనీరింగ్ చేశారు. స్లోవేనియాలోని లుబ్జానా విశ్వవిద్యాలయం నుంచి మేనేజ్‌మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ చేశారు.



జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా తుమ్మల మోహన్ కుమార్ ఆధ్వర్యంలో ద్వారకామయి సేవా సమితి అనాధాశ్రమంలో పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ నాయుడు ,దాక్షాయిని, శిరీష ,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి వెళ్ళకూడదు



- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తా
- ముంపు ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే గాంధీ

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ముంపు ప్రాంతలలో కలిగే సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి ముంపుకు గురయ్యే లోతట్టు ప్రాంతల్లో పర్యటించి, సహాయక చర్యల్లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ప్రజలు అందరు వర్షకాలంను దృష్టిలో పెట్టుకొని అప్రమాత్రంగా ఉండలని, అత్యవసర పరిస్థితి తప్ప ఇంటి నుండి బయటకు రావొద్దు అని, ప్రతి ఒక్కరు కనీస స్వీయ రక్షణ చర్యలు పాటించాలని సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షం కారణంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ధరణి నగర్, ఆల్విన్ కాలనీ ఫేస్ 2, కాలనీలలో ముంపు ప్రాంతలలో కలిగే సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి ముంపుకు గురయ్యే లోతట్టు ప్రాంతల్లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నాలలో కూరుకుపోయిన చెత్త చెదరాంను తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ మాన్ సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది, జలమండలి అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమాత్రంగా ఉండలని, ప్రజలకు ఎల్లవేళలో అందుబాటులో ఉండలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదేవిధంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటి ని తొలగించాలని, ఎప్పటికప్పుడు నీటి ప్రవాహం ను తొలగించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడలని అన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా వాహన దారులకు సుఖ ప్రయాణానికి బాటలు వేయాలని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా, ప్రజలు, ప్రతి కాలనీ వాసులు, తమ ఇండ్ల నుంచి ఎవరు బయటకి రావొద్దు అని, అత్యవసరం తప్పితే ఎవరు బయటకి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెల్లకుండా వుండాలని, తగు స్వీయ జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయినేనీ చంద్రకాంత్ రావు ,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కృష్ణ రావు, కట్ట శ్రీనివాస్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను పూజిద్దాం

## నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలి జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పిలుపునిచ్చారు.సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆమె చాంబర్లో వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని లయన్స్ క్లబ్ వారు ముద్రించిన "మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం... చెరువులను కాపాడుదాం " అన్న పోస్టర్లను మేయర్ ఆవిష్కరించారు. లయన్స్ క్లబ్ వారు ఈ వినాయక చవితి పండగకు ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..తెలంగాణ రాష్ట్ర టీఐఐసీ కార్పోరేషన్ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డిని సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈసందర్బంగా పారిశ్రామిక ప్రాంతంలో నెలకొన్న సమ స్యలను అమె దృష్టికి తీసుకవచ్చారు. దీంతో సానుకులంగా స్పందించిన చైర్మన్ త్వరలో ఉప్పల్,చర్లపల్లి,నాచారం,మల్లాపూర్,కుషాయిగూడ పారిశ్రా మిక ప్రాంతంలో పర్యటిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పోరేటర్ దేవేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాయిజైన్ శేఖర్,మహేష్ గౌడ్,తదితర నాయకులు పాల్గోన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరిన టీఆర్ఎస్ నాయకులు




జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ సర్కిల్ కమిషనర్ నరసింహను సోమవారం టిఆర్ఎస్ నాయకులు కలిసి ఎస్సార్ వినాయక నగర్ లో ఐమాక్స్ లైట్లు గురించి, వీధి దీపాలు, పారిశుధ్య సమస్యలకు పరిష్కారం చూపాలని కోరుతూ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా ఎస్సార్ నాయక్ నగర్ లో ఐమాక్స్ లైట్లు వెలగడం లేదని ఆ లైట్లను పట్టించుకునే కరువయ్యారని వీధి దీపాలు ఎప్పుడు వెలుగుతాయో తెలియదని చాలా చోట్ల లైట్లు వేలగకుండా దర్శనమిస్తున్నాయని ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన కమిషనర్ అక్కడున్న ఈఈ కి తొందరగా సమస్య పరిష్కారం చేయాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. గతంలో పారిశుధ్య కార్మికులను పెంచాలని ప్రజావాణిలో వినతి పత్రం ఇచ్చిన నేపథ్యంలో జోనల్ కమిషనర్ కూడా తొందరగా కార్మికులను పెంచాలని ఇచ్చిన విషయం తెలిసిందేనన్నారు. అయితే వర్షాలు ఎక్కువ పడటం పారిశుధ్యం ఎక్కడికక్కడ ఉండడంతో కార్మికులు చాలా తక్కువ మంది ఉన్నారని తెలిపారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తొందరగా ఈ సమస్యలకు పరిష్కారం అయ్యేటట్టు కృషి చేయాలని కమిషనర్ కోరారు. వీలైనంత తొందరగా పరిష్కరిస్తానని కమిషనర్ హామీ ఇచిన్నట్లు తెలిపారు. అలాగే సుభాష్ నగర్ ఎస్సార్ నాయక్ నగర్ అపురూప కాలనీ జనప్రియ మోడీ అపార్ట్మెంట్స్ తదితర ప్రాంతాల్లో ఫాకింగ్ చాలా తక్కువగా ఉందని ఎంటమాలాజీ సిబ్బందిని అప్రమత్తం చేయాలని ఆయా కాలనీలో ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, టిఆర్ఎస్ నాయకులు పివి భాస్కర్ రెడ్డి, ఎస్ ఆర్ నాయక్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టిఆర్ఎస్ నాయకులు పూర్ణచంద్రగుప్త, ఎస్ ఆర్ నాయక్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు టిఆర్ఎస్ నాయకులు హరిబాబు యాదవ్, టిఆర్ఎస్ నాయకులు బొలిశెట్టి దుర్గారావు, అనిల్ కుమార్, సీతారామరాజు, రామరాజు, కె.వి.రాజు, అలీ భాయ్, రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జల్సాల కోసం బైక్ దొంగతనాలు....

- దొంగల ముఠాని పట్టుకున్న పోలీసులు..
- వారి నుండి 16 బైక్లు,12 మొబైల్ ఫోన్లు స్వాధీనం



మియాపూర్,మేజర్ న్యూస్ : ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాని పోలీసులు అరెస్ట్ చేశారు . ఈ సందర్భంగా మియాపూర్ ఏసిపి నర్సింహా రావు వివరాలు వెల్లడించారు.వారి వద్ద నుండి 16 ద్విచక్రవాహనాలు,12 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. మియాపూర్ హఫీజ్ పెట్ కు చెందిన ఏ-1 షేక్ అబ్బు తలీబ్ సైబరాబాద్, హైదరాబాద్ పరిధిలో పలు ఆస్తుల కేసుల్లో నిందితుడుగా ఉన్నాడు.మిగిలిన నిందితులకు ఎలాంటి నేర చరిత్ర లేదు. ద్విచక్ర వాహనాలు దొంగతనాలు చేయడం ద్వారా సులభంగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. జల్సాలకు అలవాటుపడి దొంగతనాలు చేస్తున్నారని ఏసిపి తెలిపారు.షేక్ అబ్బు తలీబ్ పై మధురానగర్,మైలార్ దేవపల్లి,గచ్చిబౌలి,కూకట్ పల్లి,బంజారాహిల్స్, మియాపూర్,గోపాలపురం, నార్సింగి,రాయదుర్గం,సదాశివపేట, పలు పోలీస్ స్టేషన్లలో చోరీల కేసులు ఉన్నాయని తెలిపారు.వాహన యజమానులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు తనిఖీలో భాగంగా షేక్ అబ్బు తలీబ్ విచారించగా పలు దొంగతనాలు బయటపడ్డాయని తెలిపారు.మాదాపూర్ డీసీపీ.డా.జి.వినీత్ ఆధ్వర్యంలో మియాపూర్ ఏసిపి పి.నర్సింహారావు క్రైమ్ టీమ్ ఎస్.జయరామ్ అడిల్ డిసిపి మాదాపూర్, వి.దుర్గా రామలింగ ప్రసాద్ ఎస్హెచ్ఓ మియాపూర్, ఎండి.అక్రమ్ బాబా, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, డిఐ మియాపూర్ ఇన్స్పెక్టర్ కె.మల్సూర్ బృందం కేసును ఛేదించారు. మియాపూర్ పీఎస్, హెచ్సీ-చంద్ర శేఖర్, పీసీలు ప్రేమ్ కుమార్, పుల్యా నాయక్, సుభాష్ చంద్రబోస్, పూర్ణచందర్, సాయికృష్ణ, డబ్ల్యూపీసీ స్వప్నలు నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా కేసును ఛేదించడంలో కీలకపాత్ర పోషిస్తున్న సిబ్బందికి తగిన పారితోషికం అందజేశారు.

చోరీలు కాకుండా వాహన యజమానులకు పోలీసులు సూచనలు చేశారు.

పెయిడ్ పార్కింగ్ ఏరియాలోని మెట్రో స్టేషన్లలో తమ వాహనాలను పార్క్ చేయాలనీ ద్విచక్రవాహనాల యజమానులకు పోలీసులు విజ్ఞప్తి

డబుల్ లాకింగ్ సిస్టమ్తో వారి బైక్లను లాక్ ఏర్పాటు చేసుకోవాలి...

వాహనాలను ఒకే చోట ఎక్కువసేపు పార్క్ చేయవద్దని అభ్యర్థన,

బైక్లకు జీపీఎస్ ట్రాకర్ను ఇన్స్టాల్ చేసుకోవాలని సూచించారు.

నివాసాల కాంపౌండ్ లోపల వారి బైక్లను పార్క్ చేసి గేట్లకు తాళం వేయాలని సూచించారు.



సూర్య www.suryaa.com

మల్కాజిగిరి జోన్ ఇన్ఛార్జ్ కావలెను

ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

## వ్యవసాయ రంగంలో భారతదేశం గణనీయ పురోగతి సాధించింది : సింజెంటా గ్లోబల్ సీఈవో జెఫ్ రోవ్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారతదేశం వ్యవసాయ రంగంలో గణనీయమైన పురోగతి సాధించిందని సింజెంటా గ్లోబల్ సీఈవో జెఫ్ రోవ్ తెలిపారు. సింజెంటా ఆధ్వర్యంలో లక్ష మంది గ్రామీణ యువతకు శిక్షణ ఇచ్చేందుకు తలపెట్టిన ప్రతిష్మాత్మక ఐ రైజ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భారతదేశంలో గ్రామీణ శ్రేయస్సు ఒక భద్రతా వలయంగా మారుతుందని చెప్పారు. వ్యవసాయంలో గ్రామీణ యువతకు శిక్షణ ఇవ్వడం, నిమగ్నమవ్వడంపై దృష్టి సారిస్తుందన్నారు. గ్రామాల నుంచి యువత వలసలను అరికట్టడానికి, నైపుణ్యం కలిగిన వ్యవసాయ సిబ్బంది తగ్గిపోతున్న సవాలును పరిష్కరించడానికి ఇది రూపొందించబడిందని తెలిపారు. 35 ఏళ్లలోపు జనాభాలో 65 శాతం ఉన్న ఈ యువ శ్రామిక శక్తి దేశ అభివృద్ధి, ఆర్థిక వృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లగలదన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామీణ యువతను వ్యవసాయంలో నిమగ్నం చేసేందుకు, స్థిరమైన ఆదాయాన్ని ఆర్జించే అవకాశాలను అన్వేషించడానికి తగిన నైపుణ్యాలను అందించడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 35 ఏళ్లలోపు గ్రామీణ యువతకు అవకాశం ఉందన్నారు. కనీసం 10వ తరగతి విద్యార్హత ఉండాలన్నారు. వ్యవసాయానికి సంబంధించి సమగ్రమైన 30 రోజుల తరగతి గది శిక్షణ, రెండు నెలల ఇంటర్న్‌షిప్‌ను ఉంటుందన్నారు. తరువాత, అధునాతన శిక్షణను పొందవచ్చన్నారు. వ్యవసాయ కార్యకలాపాలలో ఉపాధిని పొందవచ్చన్నారు. శిక్షణ, మార్గదర్శకత్వం ద్వారా వ్యవసాయంలో యువతకు అవగాహన కల్పించడం, ఉపాధి, వ్యవస్థాపక అవకాశాల ద్వారా నిమగ్నం చేయడం, ఆదాయాన్ని పెంచడం అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డైరెక్టర్ డీఎంఐ డాక్టర్ సహదేవ్ సింగ్, డైరెక్టర్ ఎక్స్‌టెన్షన్ డాక్టర్ శైలేష్ మిశ్రా, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆర్‌సి అగర్వాల్, పీఏయూ అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ కమ్యూనికేషన్ డాక్టర్ టీఎస్ రియర్, వసంత్ రావ్ నాయక్ (మరాత్వాడా కృషి విశ్వవిద్యాలయ) వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఇంద్ర మణి, సింజెంటా ఫౌండేషన్ ఇండియా కంట్రీ డైరెక్టర్ రాజేంద్ర జోగ్ తదితరులు పాల్గొన్నారు.

# మంకీపాక్స్‌తో జాగ్రత్తగా ఉండాలి

**- అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ జనరల్ ఫిజిషియన్ డాక్టర్ మల్లా దేవి వినయ**



హైదరాబాద్, మేజర్ న్యూస్ : మంకీపాక్స్ తో జాగ్రత్తగా ఉం డాలని అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ (కొండా పూర్) జనరల్ ఫిజిషియన్ డాక్టర్ మల్లా దేవి వినయ తెలిపారు. ప్రపంచ వ్యాప్తం గా మంకీ పాక్స్ వ్యాప్తిని దృష్టిలో పెట్టుకొని ఒక ప్రకటన విడు దల చేశారు. మంకీ పాక్స్ ను ఇప్పుడు ఎంపాక్స్ అంటు న్నారని పేర్కొన్నారు. ఇది ఎంపాక్స్ వైరస్ వల్ల కలిగే వైరల్ జూనోటిక్ ఇన్‌ఫెక్షన్ అన్నారు. ఇది మశూచి వలే దద్దుర్లు కలిగి ఉంటుందన్నారు. వ్యక్తి నుంచి వ్యక్తికి వ్యాప్తి చెందుతుందని తెలిపారు. మరణాలు తక్కువగా ఉన్నాయని, కానీ చిన్న పిల్లలు, గర్భిణులు, రోగ నిరోధక శక్తి తక్కువ ఉన్న వారిలో తీవ్రంగా ఉంటుందని పేర్కొన్నారు.జంతువు నుంచి మనిషికి.. ఇది సోకిన జంతువుల శరీర ద్రవాలు ఇతరత్రా ద్వారా సోకుతుందన్నారు. ఇక మనిషి నుంచి మనిషికి పుండ్లు, స్కాబ్స్, శరీర ద్రవాలు, శ్వాసకోశ స్రావాల ద్వారా అంటుకుంటుందని తెలిపారు. ఒక వ్యక్తికి ఈ వైరస్ సోకిన తర్వాత లక్షణాలు కనిపించడానికి సాధారణంగా 5 నుంచి 13 రోజులు పడుతుందని పేర్కొన్నారు. అయితే, కొన్నిసార్లు 4 రోజులకు తగ్గవచ్చని, లేదా 21 రోజులకు పెరగవచ్చని తెలిపారు. ఈ సమయం వ్యాధి తీవ్రతపై ఆధారపడి ఉంటుందన్నారు. జ్వరం, తలనొప్పి, గొంతు నొప్పి, వెన్నునొప్పి, అలసట ఒకటి నుంచి ఐదు రోజులు ఉంటుందని తెలిపారు.సాధారణంగా దద్దుర్లు నొప్పితో కూడి ఉంటాయన్నారు. ఇవి సాధారణ లక్షణాలు కనిపించడానికి ఒకట్రెండు రోజుల ముందు గానీ, తర్వాత గానీ కనిపిస్తాయన్నారు. ఈ దద్దుర్లు రెండు మూడు వారాలు ఉంటాయన్నారు. వివిధ దశలలో (మాక్యుల్స్, పాప్యుల్స్, వెసికల్స్, సుడా-పుస్తుల్స్, క్రస్ట్) అభివృద్ధి చెందుతాయని తెలిపారు. కొంతమంది రోగులలో ప్రాక్టిటిస్, కంటి సమస్యలు, నరాల సంబంధిత లక్షణాలు కూడా కనిపిస్తాయని పేర్కొన్నారు.

మంకీపాక్స్ చికిత్సకు నొప్పి నివారణ మందులు, మూత్రం సాఫీగా ఉండేందుకు సహాయపడే మందులు, ప్రాక్టిటిస్ కోసం టాపికల్ లిడోకైన్, సిట్జ్ బాత్‌లు వాడాలన్నారు. టెకోవిరిమాట్, సిడోఫోవిర్, బ్రింసిడోఫోవిర్ తదితర మందులు తీవ్రమైన కేసులలో వాడాలని తెలిపారు. అవి.. రోగ నిరోధక శక్తి తక్కువ ఉన్న వారు, చర్మ సమస్యలు, గర్భవతులు, పాలిచ్చే స్త్రీలు, 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గల వ్యక్తులు, కళ్ళు వ్యాధులు, దీర్ఘకాలిక, ప్రాణాపాయంతో ఉన్న ఎంపాక్స్ లక్షణాలు ఉన్న రోగులు అన్నారు. ఆరోగ్య సంరక్షణ సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాలు (పీపీఈ) ఇవ్వాలన్నారు. చర్మంపై ఉన్న గాయాలను కవర్ చేసుకోవాలన్నారు. వ్యక్తిగత వస్తువులను పంచుకోవడం మానుకోవాలని, ఫేస్‌మాస్క్‌లను ధరించాలని కోరారు. రోగికి ఇతరులతో ఎటువంటి సంబంధం లేకుండా ప్రత్యేకంగా ఉంచాలన్నారు. ఇలా రెండు నుంచి మూడు వారాలు ఉంచాలన్నారు. అనంతరం ఐసోలేషన్ నుంచి బయటకు రావచ్చని తెలిపారు.

## విత్తన గణేశ్ విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ విక్రయదారులు మరియు రిఫైనర్స్ జెమినీ ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ (జీఈఎఫ్ ఇండియా) స్థిరమైన మరియు పర్యావరణ అనుకూల పద్ధతులను ప్రోత్సహించే తమ ప్రయత్నాలలో భాగంగా 10,000 పర్యావరణ అనుకూల విత్తన గణేశ బాక్స్ లను పంపిణీ చేస్తుంది. వాతావరణ మార్పుల యొక్క ప్రతికూలతల గురించి ప్రజలు అవగాహన పొందుతున్నారు మరియు పర్యావరణ అనుకూల గణేశుడిని పూజించడం ద్వారా పర్యావరణ అనుకూల మతపరమైన వేడుకలను వేగంగా స్వీకరిస్తున్నారు. ఈ విగ్రహాల నిమజ్జనం నీటి వనరులపై ఎటువంటి ప్రమాదకర ప్రభావాన్ని చూపనందున, దీన్ని ప్రోత్సహించడానికి ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ హైదరాబాద్‌లో 7,000 పర్యావరణ అనుకూల విత్తన గణేశ బాక్స్ లను %ు% బెంగళూరులో 3,000 పర్యావరణ అనుకూల విత్తన గణేశ బాక్స్ లను పంపిణీ చేస్తుంది. రెయిన్‌బో విస్టా (ఫేజ్ 1,2), మలేషియా టౌన్‌షిప్, అపర్ణ సరోవర్, ఎన్‌సిసి అర్బన్ మాదాపూర్, స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్, మూసాపేట్, రిడ్జ్ టవర్స్, ఐడిపిఎల్ , మై హోమ్ జ్యువెల్, ఇండిస్ వన్ సిటీ కేపీహెచ్బి , శాటిలైట్ టౌన్‌షిప్, కొంపల్లి, సత్యనారాయణ ఎన్‌క్లేవ్ చందా నగర్ మొదలైనవి.అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లకు పర్యావరణ అనుకూలమైన విత్తన వినాయకుడిని పంపిణీ చేయడానికి చేతన్ పింపాల్‌ఖుటే, డిజిఎం మార్కెటింగ్, ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ బృందంతో కలిసి వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ సేల్స్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ చంద్ర శేఖర రెడ్డి మాట్లాడుతూ, "మన ఇళ్లలో గణేశుడి విగ్రహాన్ని ఉంచడం ద్వారా గణేష్ పండుగ జరుపుకోవడం మన సంప్రదాయంలో ఒక భాగం. ప్రజలు సంప్రదాయ ఉత్సాహంతో పండుగను జరుపుకోవడానికి మరియు పర్యావరణాన్ని పరిరక్షించడానికి, ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ 10,000 పర్యావరణ అనుకూలమైన విత్తన గణేశ విగ్రహాలను పంపిణీ చేయాలని నిర్ణయించింది. మేము 5 సంవత్సరాలుగా పర్యావరణ అనుకూలమైన విత్తన గణేశ విగ్రహాలను పంపిణీ చేస్తున్నాము. గ్రీన్ గణేశ కార్యక్రమంతో మేము ప్రజలకు పండుగను సాంప్రదాయ ఉత్సాహంతో స్థిరమైన మరియు పర్యావరణ అనుకూల మార్గంతో వేడుక జరుపుకోవడానికి స్వేచ్ఛను ఇస్తున్నాము" అని అన్నారు.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి బాలాజీ నగర్ లో అయినా అభిమానులు ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కామన్స్ కన్జర్వేషన్ మరియు గవర్నెన్స్ కోసం కొత్త మార్గాలు



హైదరాబాద్ మేజర్ న్యూస్ : దేశ రాజధాని న్యూఢిల్లీలో నీ డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ లో జరిగిన కామన్స్ కన్వీనింగ్‌లో కామన్స్ పరిరక్షణ మరియు పాలన పట్ల సమిష్టి ప్రయత్నాలను ప్రారంభించడానికి 20 పైగా రాష్ట్రాల నుండ్ 500 మందికి పైగా ప్రతినిధులు సమావేశమయ్యారు. భారతదేశం అంతటా ప్రజలందరికి చెందాల్సిన వనరులను రక్షించడానికి కొత్త మార్గాలను రూపొందించడానికి కమ్యూనిటీ నాయకులు, విధాన నిర్ణేతలు, విద్యావేత్తలు, పౌర సమాజ సంస్థలు, వ్యాపారాలు, సాంకేతిక నిపుణులు మరియు మీడియా నిపుణులతో సహా విభిన్న వాటాదారులను ఈ సమావేశం తీసుకుంది. భారతదేశంలో 205 మిలియన్ ఎకరాలు, అంటే భూభాగంలో దాదాపు నాలుగింట ఒక వంతు, కమ్యూనిటీ అడవులు, పచ్చిక బయళ్ళు మరియు నీటి వనరులతో కూడిన కామన్స్‌ను కలిగి ఉంది. కామన్స్ 350 మిలియన్లకు పైగా గ్రామీణ ప్రజలకు మద్దతు ఇస్తుంది మరియు సుమారు రూ. 6.6 లక్షల కోట్లు విలువైన పర్యావరణ వ్యవస్థ సేవలను అందిస్తుంది. దురదృష్టవశాత్తు, ఈ వనరులు సంవత్సరానికి 4శాతం చొప్పున వేగంగా క్షీణిస్తున్నాయి. వీటిని కాపాడి, ప్రజలకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతవాసులకు, పేదవార్గాలకు ఈ వనరులు ఉపయోగపడే ఉద్దేశ్యంతో ఈ సమావేశం జరిగింది.ఈ సమావేశ విశేషాలను వివరిస్తూ కామన్స్ కన్జర్వేషన్ మరియు గవర్నెన్స్ ప్రతినిధులు "స్థానిక స్వపరిపాలన, వికేంద్రీకరణ మరియు గ్రామీణ-పట్టణ కొనసాగింపు వంటి విస్తృత సమస్యలకు కామన్స్ మేనేజ్‌మెంట్‌ను అనుసంధానించడం ద్వారా సామూహిక చర్యను ప్రేరేపించడం ద్వారా కామన్స్ యొక్క ప్రాముఖ్యతపై కామన్స్ కన్వీనింగ్ దృష్టి సారించింది. వాతావరణ మార్పు మరియు విస్తృత సామాజిక అంతరాల యొక్క జంట సంక్షోభాలను ఎదుర్కొంటున్నప్పుడు, పర్యావరణ పునరుద్ధరణ, స్థితిస్థాపక జీవనోపాధి మరియు సామాజిక న్యాయం కోసం కామన్స్ వేదికగా ఉపయోగపడుతుందని ఈ సమావేశం గుర్తించింది. 37 క్యూరేటెడ్ సెషన్‌లలో పాల్గొన్నవారు, ఆహార వ్యవస్థలు, గ్రామీణ ఆదాయాలు, మంచినీటి పర్యావరణ వ్యవస్థలు మరియు జీవవైవిధ్య పరిరక్షణలో కామన్స్ యొక్క కీలక పాత్రను అన్వేషించారు. ఈ సమావేశం సంభాషణ మరియు సహకారానికి డైనమిక్ ప్లాట్‌ఫారమ్‌గా పనిచేసింది, దైహిక సవాళ్లను ఎదుర్కోవడానికి మరియు భారతదేశ కామన్స్ కోసం ప్రభావవంతమైన, కొలవదగిన పరిష్కారాలను నడిపించే లక్ష్యంతో వాటాదారులను కనెక్ట్ చేయడానికి, అంతర్దృష్టులను పంచుకోవడానికి మరియు సమన్వయ కార్యక్రమాలను అందించడానికి వీలు కల్పిస్తుంది అని ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు తెలియ చేసారు.

## హైదరాబాద్‌లో తన ఉనికిని విస్తరించనున్న వెల్‌బీ ఫుడ్స్




హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఆరోగ్యకరమైన స్నాక్స్‌ను అందిస్తున్న ప్రముఖ బెంగళూరు కన్స్యూమర్ బ్రాండ్ వెల్‌బీ ఫుడ్స్, హైదరాబాద్‌లో తన ఉనికిని విస్తరించింది, ఇది దాని ప్రాంతీయ వృద్ధి వ్యూహంలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది. ఈ విస్తరణలో భాగంగా, ఈ బ్రాండ్ నగరం అంతటా 9000 సాధారణ వాణిజ్య (జనరల్ స్టోర్స్ - జిటి) స్టోర్‌లలో అందుబాటులో ఉంటుంది. ఈ చర్యతో, వెల్‌బీ భారతదేశంలోని జిటి మార్కెట్లోకి 'నో నాస్టీస్' వాగ్దానంతో మొదటి క్లీన్-లేబుల్ స్నాక్స్ బ్రాండ్‌గా అవతరిస్తుంది. ఈ మైలురాయి 2024-25 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి దక్షిణ భారతదేశంలోని 25,000 సాధారణ వాణిజ్య దుకాణాలను చేరుకోవడానికి వెల్‌బీ ఫుడ్స్ యొక్క వ్యూహాత్మక చొరవకు అనుగుణంగా ఉంది. ప్రస్తుత ప్రారంభంతో, హైదరాబాద్ మార్కెట్ నుండి సంవత్సరానికి 50 శాతం వృద్ధిని సాధించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రాంతీయ సహా వివిధ ఛానెల్‌లలో 300 స్టోర్‌లతో విజయం సాధించి హైదరాబాద్‌లో తన పాదముద్రను విస్తరించాలని కంపెనీ నిర్ణయించింది. వెల్‌బీ ఫుడ్స్ వ్యవస్థాపకుడు మరియు మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ మంచాంద మాట్లాడుతూ, "హైదరాబాద్ యొక్క ఉత్సాహభరితమైన ఆదరణ మా విస్తరణ వ్యూహాన్ని నడపడంలో కీలకపాత్ర పోషించింది. ప్రాంతీయ మరియు ఆధునిక వాణిజ్య ఔట్‌లెట్‌లతో మా ప్రారంభ విజయం మా ప్రతిష్టాత్మక ప్రణాళికలకు బలమైన పునాదిని అందించింది. మరింత విస్తృతమైన వినియోగదారులకు ఆరోగ్యకరమైన మా సాంప్రదాయ స్నాక్స్‌ల శ్రేణిని పరిచయం చేయడానికి హైదరాబాద్ మార్కెట్ డైనమిక్స్‌ను ఉపయోగించుకోవడానికి మేము కట్టుబడి ఉన్నాము. మా లక్ష్యం హైదరాబాద్‌లో మా ఉనికిని పటిష్టం చేయడమే కాకుండా దక్షిణ భారతదేశం అంతటా సాధారణ వాణిజ్యం కోసం కొత్త బెంచ్‌మార్క్‌ని సెట్ చేయడం - "నో నాస్టీస్" మరియు వినూత్న ప్యాకేజింగ్‌తో మా స్నాక్స్‌తో, మేము అసంఘటితంగా నిర్వహించాలని చూస్తున్నాము.

# హైదరాబాద్‌లో 'క్లారిటీ బెనిఫిట్ సొల్యూషన్స్'

**- ఉద్యోగులను నాలుగు రెట్లు పెంచడమే లక్ష్యం - క్లారిటీ బెనిఫిట్ సొల్యూషన్స్ ఫౌండర్, సీఈవో బిల్ కాటుజీ**





హైదరాబాద్, మేజర్ న్యూస్:అమెరికాలో ఉద్యోగుల ప్రయోజనాలు అందించే క్లారిటీ బెనిఫిట్ సొల్యూషన్స్ హైదరాబాద్‌లో తమ శాఖను ఏర్పాటు చేసింది. ఎన్నోబుల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో ఉన్న సాంకేతిక బృందంతో పూర్తి యాజమాన్యంలో భారతీయ అనుబంధ సంస్థను నెలకొల్పింది. ఈ సందర్భంగా క్లారిటీ బెనిఫిట్ సొల్యూషన్స్ ఫౌండర్, సీఈవో బిల్ కాటుజీ మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా వేలాది చిన్న, మధ్య తరహా వ్యాపారులకు వినూత్న పరిష్కారాలు అందించడంలో ముందంజలో ఉన్నామన్నారు. భారతదేశంలో ఈ విస్తరణ సంస్థ గ్లోబల్ సామర్థ్యాలను మరింత పెంపొందిస్తూ.. ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని తెలిపారు.

భారతదేశంలో మా విస్తరణ అసాధారణ ప్రతిభను ఉపయోగించుకునే మా వ్యూహంలో కీలకమైన దశ అన్నారు. మా విజయానికి పునాది అయిన బలమైన సంస్కృతిని కొనసాగిస్తూనే, ఆవిష్కరణ, నైపుణ్యంతో ప్రపంచ స్థాయి బృందాన్ని నిర్మించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. మా గ్లోబల్ టీమ్‌ను ఏకీకృతం చేయడం, క్లయింట్‌లకు అసమానమైన విలువను అందించడం లక్ష్యమన్నారు.

ఐటీ, ఫైనాన్స్ కార్యకలాపాలలో భారత దేశంలో వర్క్‌ఫోర్స్‌ను దూకుడుగా విస్తరించనున్నామని తెలిపారు. రాబోయే 12 నుంచి 18 నెలల్లో ఈ ప్రాంతంలో ఉద్యోగుల సంఖ్యను నాలుగు రెట్లు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఈ విస్తరణ భవిష్యత్ వృద్ధికి, మానవ మూలధనంలో పెట్టుబడి పెట్టడానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. కంపెనీ ఆవిష్కరణలు, అభివృద్ధిని కొనసాగిస్తుందన్నారు.

ఈ సందర్భంగా క్లారిటీ బెనిఫిట్ సొల్యూషన్స్ సీఎఫ్ఓ రామ్కీ రామవరం మాట్లాడుతూ ఎన్నోబుల్‌ను కొనుగోలు చేయడం పట్ల సంతోషంగా ఉందన్నారు. ఇది మా వృద్ధికి సహాయపడుతుందని తెలిపారు. ఈ ప్రక్రియ భారత్‌లో వందలాది ఉద్యోగాలను సృష్టిస్తుందని చెప్పారు.

ఈ సందర్భంగా ఎన్నోబుల్ టెక్నాలజీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కో ఫౌండర్ వెంకట్ వడ్డాది మాట్లాడుతూ క్లారిటీలో భాగం కావడం సంతోషంగా ఉందని తెలిపారు. రాబోయే సంవత్సరాల్లో ఈ అసోసియేషన్ క్లారిటీ బెనిఫిట్ సొల్యూషన్స్ అపారమైన వృద్ధికి మార్గం సుగమం చేస్తుందన్నారు.

క్లారిటీ బెనిఫిట్ సొల్యూషన్స్ గురించి క్లారిటీ బెనిఫిట్ సొల్యూషన్స్ ప్రపంచ స్థాయి కస్టమర్ సర్వీస్, టెక్నాలజీని మిళితం చేస్తుంది. ఇది ఈ పరిశ్రమలో సాటిలేనిది. వినియోగదారుల ప్రయోజనాలు, అడ్మినిస్ట్రేషన్ టెక్నాలజీని అందిస్తుంది. నిర్వహణ సులభతరం చేయడానికి, ఖర్చులను తగ్గించడానికి, వినియోగదారులను శక్తివంతం చేయడానికి సాంకేతికతను ఉపయోగించడం దీని లక్ష్యం. క్లారిటీ సరళమైన విధానం.. ఉద్యోగులు, కస్టమర్ల ఫీడ్‌బ్యాకే.



కూకట్ పల్లి డివిజన్ యువ నాయకుడు దుర్గా ప్రసాద్ రావు పుట్టినరోజు సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిసి వారి తీసుకున్నారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు దుర్గాప్రసాద్ రావుని శాలువాత సన్మానించి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయినేని ప్రశాంత్ రావు, జనసేన మహేష్, హర్ష వర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ రావు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.




ప్రభుత్వం తక్షణమే సమగ్ర కుల జనగన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కొరకు జగద్గిరిగుట్ట బస్టాప్ ఇందిరాగాంధీ విగ్రహం వద్ద పర్వత సతీష్ కుమార్ పటేల్ ఆద్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. సమగ్ర కుల జనగన జరిపి బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తాం అని గత ఎన్నికల్లో ఓట్లు వెయించుకొని అధికారం లో వచ్చిన కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి వచ్చి బీసీ లకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అనీల్ ముదిరాజ్, రాంబాబు కాపు, కుమార్ యాదవ్, చారి, సాయిబాబు వంజరి, భిక్షపతి ముదిరాజ్, నారాయణ నాయి, బొమ్మ శ్రీనివాస్, బాల్ రాజు, వెంకటేష్ నెత తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ క్యాన్సిలేషన్లతో హైదరాబాద్ మనసు గెలుచుకున్న మన యాత్రి యాప్

**జీరో కమీషన్ పద్ధతికి ప్రభుత్వ మద్దతు, డ్రైవర్లకు సాధికారత**

హైదరాబాద్,మేజర్‌న్యూస్: హైదరాబాద్‌కు చెందిన క్యాబ్, ఆటో బుకింగ్ యాప్ 'మన యాత్రి' శరవేగంగా ప్రాచుర్యం పొంది నగర ప్రయాణ సవాళ్లను ఎదుర్కోవడంలో గేమ్ ఛేంజర్ గా ఎదుగుతోంది. పీపుల్ ఫస్ట్ విధానంతో మన యాత్రి 35,000 ఆటోలు, 25,000 క్యాబ్ సర్వీసులతో ఇన్నాళ్లూ ఉన్న సంప్రదాయయాప్ లకు విశ్వసనీయమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తోంది. ఆటోలకు సగటున 30 సెకన్లు, క్యాబ్ లకు 40 సెకన్ల సమయంతో వేగవంతమైన బుకింగ్ లను అందిస్తుంది హైదరాబాద్ ఫేవరెట్ యాప్ గా మారి డ్రైవర్లకు, ప్రయాణికులకు కూడా మేలు చేస్తోంది. ప్రభుత్వ మద్దతుతో టి-హబ్, ఓఎన్డీసీలో భాగమైన మన యాత్రి.. నమ్మయాత్రి అనే యాప్ కుటుంబానికి చెందినది. ఇది డ్రైవర్లకు కమీషన్ లేకుండా రూ.800 కోట్లు సంపాదించడానికి వీలు కల్పించింది. ప్రయాణికుల కు వారి ప్రయాణ ఖర్చులపై దాదాపు రూ .100 కోట్లు ఆదా చేయడానికి సహాయపడింది. ఇతర యాప్ లతో పోలిస్తే మన యాత్రిలో తక్కువ డ్రైవర్ క్యాన్సిలేషన్ రేట్లు, మెరుగైన సర్వీస్ క్వాలిటీ ఉన్నాయి. డ్రైవర్ సాధికారత, మెరుగైన యాజమాన్యం కోసం మన యాత్రి అవలంబించే ప్రత్యేక విధానం దీనికి కారణం. జీరో కమీషన్ మోడల్లో పనిచేసే ఈ యాప్ వల్ల డ్రైవర్లు తమ సంపాదనలో 100% తమవద్దే ఉంచుకోవచ్చు. ఇది వారికి ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చడమే కాకుండా, తక్కువ క్యాన్సిలేషన్ల లాంటి మెరుగైన సేవలను అందించడానికి వారిని ప్రేరేపిస్తుంది. ఈ సందర్భంగా టి-హబ్ సీఈఓ మహంకాళి శ్రీనివాసరావు మాట్లాడుతూ, మన యాత్రి విధానం హైదరాబాద్ లో మొబిలిటీని చూసే విధానంలో గణనీయమైన మార్పును సూచిస్తుంది . ప్రయాణికులకు, డ్రైవర్లకు ప్రయోజనం చేకూర్చే నమూనాను రూపొందించేందుకు తెలంగాణ ఇన్నోవేషన్ సెంటర్ టీ-హబ్ తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. బుకింగ్ ఆలస్యాలు, క్యాన్సిలేషన్ల ను తగ్గించడానికి డ్రైవర్ల వర్గంతో సన్నిహితంగా సహకరించడం ద్వారా సర్వీసు నాణ్యతను మెరుగుపరచడానికి వారి నిబద్ధతను చూడటానికి సంతోషిస్తున్నాను అన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి తోడ్పడే న్యాయమైన ,సమర్థవంతమైన రవాణా నెట్‌వర్కను నిర్మిస్తోంది. నగరంలో కమ్యూనిటీ ఆధారిత కార్యక్రమాలకు కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేయడంలో మన యాత్రి డ్రైవర్లకు మద్దతు ఇవ్వాలని హైదరాబాద్ ప్రజలను ప్రోత్సహిస్తున్నా అని చెప్పారు. ప్రయాణ ఖర్చులను తగ్గించి, మెరుగైన సేవలను అందించడానికి యాప్ కు సానుకూల ఫీడ్ బ్యాక్ వస్తోంది. 28 ఏళ్ల సాఫ్ట్ వేర్ ఉద్యోగిని మౌనిక మాట్లాడుతూ .."క్యాబ్‌ల విషయంలో నాకు బాగా నచ్చినది మనయాత్రి యాప్ మాత్రమే. ఇతర యాప్‌లతో పోలిస్తే ధరలు చౌకగా ఉంటాయి. డ్రైవర్లు మొత్తం డబ్బులు తీసుకుంటున్నందుకు సంతోషంగా ఉంటారు. బుకింగ్స్ త్వరగా కావడం, తక్కువ క్యాన్సిలేషన్ల వల్ల ప్రయాణంలో ఒత్తిడి తగ్గుతోందన్నారు. మార్కెటింగ్ ప్రొఫెషనల్ అయిన సత్యవర్త్ అనే మరో యూజర్ మాట్లాడుతూ "ఒక డ్రైవర్ నాకు ఈ యాప్ ప్రయత్నించాలని సూచించాడు.

ఇది కొత్త మోడల్. నేను సర్వీస్, ధర రెండింటి విషయంలో సంతోషంగా ఉన్నాను ఇప్పుడు దీన్నే తరచు ఉపయోగిస్తున్నాను, దీన్ని ప్రయత్నించా లని అందరికీ సిఫార్సు చేస్తున్నా నని చెప్పారు. మనయాత్రి డ్రైవర్లు కూడా ఈ యాప్ తమ జీవితాలను ఎలా మార్చేస్తోందో కొన్ని అభిప్రాయాలు పంచుకున్నారు. మియాపూర్‌కు చెందిన రాజు నాయక్ అనే క్యాబ్ డ్రైవర్ మాట్లాడుతూ,మనయాత్రి అనేది మన యాప్. కమీషన్ కట్‌లు ఏమీ లేకపోవడంతో నేను సంపాదించే ప్రతి రూపాయి నా కుటుంబానికే వెళ్తోందని తెలిపారు. ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బి. వెంకటేశం మాట్లాడుతూ, "మన యాత్రి అనేది అత్యుత్తమ సర్వీసు ఇవ్వడానికి అది మనకు స్ఫూర్తినిస్తుందన్నారు.

## వైఎస్ఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**జి ఎల్ ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వైయస్సార్ జన్మదిన వేడుకలు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కేపిహెచ్ బి 3వ ఫేజ్ లో రమ్య గ్రౌండ్స్ వద్ద గాలి రెడ్డి, జిఎల్ఎన్ రెడ్డి అద్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి పాలనలో పేదలకు పెద్దపీట వేశారని అన్నారు. నిరుపేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందరికి అందించిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. పేద ప్రజల కోసం రాష్ట్రం అంతటా పాదయాత్ర చేసి ప్రజల మనస్సులో మంచి స్థానాన్ని సంపాదించారని అన్నారు. మహానేత వైఎస్సార్ ఆరోగ్య శ్రీ, ఫీజు రీఎంబర్స్మెంట్, 2 రూపాయలకే కిలో బియ్యం, రైతులకు ఉచిత విద్యుత్ అనేక సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాలను గెలిచారని అన్నారు. సమకాలీన రాజకీయాల్లో ఆయన లోటు తీరనిది అని అన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సతీష్ రెడ్డి, చిన్న రెడ్డి, సుబ్బా రెడ్డి, అరవింద్ రెడ్డి, కచ్చిన్, సుబ్బు, శేషు సేన రెడ్డి, టీ రామిరెడ్డి, రామిరెడ్డి, వెంకట్, ఆది, శేషి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామాంజయ్ రెడ్డి, సత్యనారాయణ, సురేందర్ రెడ్డి, అంజి రెడ్డి, తిరుపతి మల్లి, కోటేశ్వర్ రావు, నాగి రెడ్డి, పివి సత్యనారాయణ, మోహన్, కృష్ణ, వెంకటేశ్వరులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి : కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మౌలాలి, మేజర్ న్యూస్ : ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉంటూ సహయ చర్యలు అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా త్వరలో జరుపు కోబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించా రు. సోమవారం తన కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పొరేటర్ మాట్లాడారు. వినాయక చవితి పండుగ సందర్భంగా కల్పించాల్సిన మౌలిక వసతులు గురించి, అదే విధంగా వర్షాకాలంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను కార్పొరేటర్ వివరించారు. వర్షాలకు దెబ్బ తిన్న మౌలాలి లోని ప్రధాన రహదారులపై ఏర్పడిన గుంతల ను మరమ్మతులు చేయాలని సూచించారు.

గణేష్ మండపాల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని, వర్షాలకు ఎక్కడైనా చెట్ల కొమ్మలు రహదారులపై పడితే వెంటనే తొలగించాలని ఆదేశించారు. మండపాల వద్ద డ్రైనేజీ సమస్యలు లేకుండా చూడాలన్నారు. శానిటేషన్ పనులు సక్రమంగా చేయాలని సూచించారు. వినాయక మండపాల వద్ద ఎటువంటి ప్రమాదం జరగకుండా విదుత్ శాఖ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. చెరువుల పరిసరాల వద్ద

జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక కొలనుల్లో గణేష్ ప్రతిమలను నిమజ్జనం చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి వచ్చే భక్తులకు తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. చెరువుల వద్ద ఎప్పటి కప్పుడు విగ్రహాల నిమజ్జనం వ్యర్థాల ను తొలగించాలని ఆమె అధికారులను ఆదేశించారు. అంతకు ముందు ఈ సమావేశంలో పలు కాలనీల ప్రెసిడెంట్లు మాట్లాడుతూ..గత రెండు సంవత్సరాల క్రితమే నిధులు శాంక్షన్ అయిన అభివృద్ధి పనులు, ఇంకా ఎందుకు మొదలు కాలేదని అధికారులను ప్రశ్నించారు. త్వరలోనే ఆయా అభివృద్ధి పనులు మొదలు పెడతామని అధికారులు వివరణ ఇచ్చారు.ఈ సమావేశం లో ఏఇ మధురిమ, వాటర్ వర్క్స్ అధికారి ఉదయ్ ,శానిటేషన్ అధికారి శ్రీనివాస్, బీజేపీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు సాయిబాబా, జనరల్ సెక్రటరీ శివగౌడ్, ప్రసాద్ చౌదరితో పాటు ఎస్ఎఫ్ఏ లు, లైన్మెన్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, సీఎండీ ఇన్చార్జులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం
3 సెప్టెంబర్ 2024

# మట్టి గణపతిని పూజించండి - పర్యావరణాన్ని కాపాడండి

**- టి.పి.సి.సి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త**



సోమాజిగూడ/మేజర్ న్యూస్:మట్టి గణపతి నీ పూజించండి పర్యావరణాన్ని రక్షించాలి అని టి.పి.సి.సి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.సోమ వారం ఖైరతాబాద్ వినాయకుడు వద్ద ప్రముఖ రచయిత ప్రజా కవి మర్రి చెట్టు నేషనల్ డాక్యుమెంటరీ ఫిల్మ్ నటుడు మట్టి గణేషా షార్ట్ ఫిల్మ్ డైరక్టర్ శ్రీ దాచేపల్లి దేవేందర్ గుప్త ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దాచపల్లి రచనలు మరియు సాంగ్ రిలీజ్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలి అని , ఈ విషయం పై ప్రతి పర్యావరణ ప్రేమికులు ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బుగ్గరపు దయానంద్ గుప్త , దైవాజ్ఞ శర్మ , టెంపుల్ చైర్మెన్ రాజు కుమార్ ,బిల్డర్ రమేశ్ వెద్ ,మహేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దయానంద్ మల్లికార్జున్, మరియు భాస్కర్ గుప్త, వినాయక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బ్రహ్మకుమారీస్ సంస్థతో చేసుకోనున్న ఒప్పందాన్ని ఉపసంహరించుకోవాలి

**శాస్త్రీయ దృక్పథాన్ని దెబ్బతీసే గురుకుల కార్యదర్శి నిర్ణయాలపై చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్సీ కోదండరాం కు ఏఐవైఎఫ్ బృందం వినతి**

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఎస్సీ గురుకులాల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించే సైకాలజీ తరగతులను భోధించడానికి, బ్రహ్మకుమారీస్ సంస్థతో రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ, గురుకుల కార్యదర్శి విఎస్. అలగువర్షిని సెప్టెంబర్ 2న ఒప్పందం చేసుకోనున్నారని ఆరోపించారు. ఆధ్యాత్మికం పేరుతో మత ఛాందస విధానాలను బోధించే బ్రహ్మకుమారీస్ సంస్థతో చేసుకోనున్న ఒప్పందాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. ఈ ఒప్పందాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో, ఎమ్మెల్సీ కోదండరాం కు వినతిపత్రాన్ని అందజేశారు..ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ,కల్లూరు ధర్మేంద్ర లు మాట్లాడుతూ, గురుకుల కార్యదర్శి అలుగు వర్షిని ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని విద్యార్థుల మెదల్లల్లోకి చొప్పించే విధంగా బ్రహ్మకుమారీస్ సంస్థ తో ఒప్పందం కుదుర్చుకున్నాట్లు ఆరోపణ చేశారు. విద్యార్థులకు శాస్త్రీయ దృక్పధాన్ని పెంపొందించే విధానాలను అవలం బించాలని భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఏఎచ్ అధికరణలో స్పష్టం చేశారన్నారు. గురుకులాల్లో విద్యార్థులపై మత బోధను రుద్దు తున్నారా? అనే అనుమానాన్ని కల్గిస్తున్నాయని, గురుకులాల పరిధిలోని విద్యార్థుల్లో ఆందోళనను తగ్గించి, ఆత్మహత్యలను అరికట్టేందుకు వారికి అవగాహన కల్పించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు తీసుకుంటున్న చర్యలు అభినందనలు తెలిపారు. ఈ తరగతుల్లో ప్రధానంగా ధ్యానం,మోటివేషన్,



ఆందోళన నుంచి బయటపడడం వంటి తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు సైకాలజిస్టులతో క్లాసులను ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ గురుకులాల్లో ఇటీవల చేపట్టిన ఉపాధ్యాయుల బదిలీల్లో స్టూడెంట్ కౌన్సెలింగ్ సెల్ మూతపడ్డా యని, వాటిని సత్వరమే నియామకాలు చేపట్టి కౌన్సిలర్లు, మానసిక నిపుణుల పోస్టులను భర్తీ చేయాలని కోరారు.మానసిక ఒత్తిడికి గురయ్యేట ప్పుడు సైకాలజిస్టులతో క్లాసులు చెప్పించాలే తప్ప ,ఆధ్యాత్మిక భావజాలాన్ని రుద్దే సంస్థతో చేసుకో నున్నఒప్పందాన్ని ఉపసంహరించుకునేలా కోదండరాం సిఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి, ఒప్పందాన్ని రద్దు చేయించేలా చొరవ చూపాలని వారు విజ్ఞప్తి చేశారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా యువజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని ఏఐవైఎఫ్ నేతలు హెచ్చరించారు .ఈ వినతిలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్ పాల్గొన్నారు.

# ఘనంగా ఎడ్ల పొలాలమాస పండుగ సంబరాలు..



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ఃడాక్టర్ బాల శ్రీనివాస్ నేతృత్వంలో తెలంగాణ మున్నూరు కాపు ప్రభుత్వ ఉద్యోగులు,విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం రవీంద్రభారతిలో 'ఎడ్ల పొలాలమాస/బొడ్డెమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు.డాక్టర్ కే.లక్ష్మణ్ రాజ్యసభ సభ్యుడు, వి.హనుమంతరావు(మాజీ ,రాజ్యసభ సభ్యుడు),తీన్మార్ మల్లన్న ,డా.మంగారి రాజేందర్ రచయిత,విఠల్ తెలంగాణ ఉద్యమనేత,ఇట్యాల వెంకటకిషన్ తదితరులు అతిథులుగా పాల్గొన్నారు.ప్రభుత్వం అధికారికంగా ఈపండుగను నిర్వహించాలని డా.కే.లక్ష్మణ్ కోరారు.మున్నూరుకాపుల వృత్తి వ్యవసాయమని, వీరు అన్నదాతలని డా.కే.లక్ష్మణ్ పేర్కొన్నారు. వి.హనుమంతరావు మాట్లాడుతూ



కులగణన జరిగితేనే కులాల జనాభా తెలుస్తుందని,అప్పుడు హక్కుల సాధన సాధ్యమవతుందని, రాహుల్ గాంధీ ఆశయాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణనకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కాపులు రాజ్యాధికారంలో భాగస్వాములు కావాలని, జనాభాప్రకారంగా రాష్ట్రంలో అధిక జనాభా ఉన్న మున్నూరు కాపులకు రాజ్యధికారంలో తమ వాటా తమకు అందాలని తీన్మార్ మల్లన్న కోరారు.మంత్రిపదవులు,నామినేటెడ్ పదవులు మున్నూరు కాపులకు కెటాయించాలని వక్తలు కోరారు. బురద నుండి బువ్వ తీసేది రైతన్న అంటూ

ప్రజాగాయని గంగ పాట పాడి అలరించారు.జర్నలిస్టు సంతోష్ పాల్గొన్నారు.జీహెచ్ఎంసీ పరిధిలోని హైదరాబాద్,రంగారెడ్డి ,మెదక్ నుండి మున్నూరుకాపు నేతలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎడ్లను ప్రత్యేకంగా పూజించారు.

# ప్రజల సమస్యలు తీర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 02):ప్రజల సమస్యలు తీర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ముంపు ప్రాంతాల ప్రజలకు అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ ఉస్మాన్ నగర్ లో సోమవారం మున్సిపల్ చైర్మన్, కమిషనర్ స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పర్యటించారు. వర్షాల నేపథ్యంలో అక్కడున్న ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరం తప్పితే ఎవరు బయటికి రావద్దని సూచించారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జల్ పల్లి మున్సిపాలిటీ ఉస్మాన్ నగర్ ముంపు ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు 50 కోట్ల రూపాయలను నిధులను మంజూరు చేశారన్నారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిధులకు అడ్డుపడి జల్ పల్లి ముంపు ప్రాంతాన్ని అభివృద్ధి కాకుండా అడ్డుకున్నారన్నారు. ప్రజల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం అభిమానం ఉన్న వెంటనే మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే అధికారులందరూ అప్రమత్తంగా ఉండి జల్ పల్లి ముంపు ప్రాంతాల్లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్లా సాది, మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి,డిఈ వెంకన్న,ఏఈ ఇస్రాత్ ఆయేషా, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత్ డైనమిక్స్ లిమిటెడ్ నుండి రూ.10.90 కోట్ల ఆర్డర్‌ను పొందిన అపోలో మైక్రో సిస్టమ్స్




హైదరాబాద్, మేజర్ న్యూస్: కస్టమ్-బిల్ట్ ఎలక్ట్రానిక్స్ ఎలక్ట్రో-మెకానికల్ సొల్యూషన్స్ డిజైన్, డెవలప్‌మెంట్ అసెంబ్లీలో అగ్రగామిగా ఉన్న హైదరాబాద్ కు చెందిన అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ (బిఎస్ఈ: 540879, ఎన్ఎస్ఈ: అపోలో) భారత్ డైనమిక్స్ లిమిటెడ్ నుండి రూ.10.90 కోట్ల విలువైన ఆర్డర్‌ను అందుకున్నట్లు ప్రకటించింది. హెవీ వెయిట్ టార్పెడోల కోసం అత్యాధునిక సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ యూనివర్సల్ హెూమింగ్ సిస్టమ్ కోసం ఈ ఆర్డర్. ఈ మొదటి-రకం సాంకేతికతను డిఆర్డిఓ సహకారంతో అభివృద్ధి చేశారు. భారత్ డైనమిక్స్ లిమిటెడ్ నుండి ఆర్డర్ ఉత్పత్తి ప్రారంభాన్ని సూచిస్తుంది. మొత్తం టార్పెడో ఉత్పత్తికి నామినేట్ చేయబడిన ఏజెన్సీ. ఈ నాటికి ఈ హెూమింగ్ సిస్టమ్‌కు అపోలో మైక్రో సిస్టమ్స్ మాత్రమే అర్హత కలిగిన విక్రేత. ఈ హెవీ వెయిట్ టార్పెడోలు వ్యూహాత్మక సబ్‌మెరైన్ ప్రోగ్రామ్ (లు)లో విలీనం చేయబడతాయి ఈ ముఖ్యమైన ప్రాజెక్ట్‌లో భాగమైనందుకు మేము గర్విస్తున్నాము. భారత్ డైనమిక్స్ లిమిటెడ్ సహకారంతో లైట్ వెయిట్ టార్పెడోల కోసం ఈ సాంకేతికతను స్వీకరించిన ట్లు కంపెనీ ప్రకటించింది. డిఆర్డిఓ ద్వారా నామినేట్ చేయబడిన ఈ టార్పెడోలకు అధికారిక ఉత్పత్తి భాగస్వామి. తదుపరి తరం హెూమింగ్ సిస్టమ్,దాని అత్యంత అధునాతన లక్షణాల తో,సంక్లిష్టమైన ముప్పులను ఎదుర్కోవడానికి రూపొందించబడింది .ప్రపంచవ్యాప్తంగా లైట్ వెయిట్ విభాగంలో అత్యుత్తమమైనది. అదనంగా , హెవీ వెయిట్ టార్పెడోలు రక్షణ మంత్రిత్వ శాఖ యొక్క ఆంక్షల జాబితాలో చేర్చబడ్డాయి, ఇది భారత సాయుధ దళాలలోకి స్వదేశీ వ్యవస్థలను ప్రవేశపెట్టడాన్ని ప్రోత్సహిస్తుంది. అపోలో మైక్రో సిస్టమ్స్ ఇప్పటికే ఉత్పత్తిలో ఉన్న ఇండియన్ నేవీలో చేర్చబడిన ఎక్స్‌పెండబుల్ డికాయ్‌ల కోసం సిగ్నల్ ప్రాసెసింగ్ వంటి నీటి అడుగున యుద్ధ ఉత్పత్తులను కూడా విజయవంతంగా అభివృద్ధి ఉత్పత్తి చేసింది. కంపెనీ అండర్ వాటర్ మైన్స్‌ను అభివృద్ధి చేసింది, సాంకేతిక ట్రయల్స్ విజయవంతంగా పూర్తయ్యాయి యూజర్ ట్రయల్స్ త్వరలో ప్రారంభమవుతాయి. ఈ ప్రాజెక్ట్ నీటి అడుగున యుద్ధ రంగంలో కంపెనీ స్థానాన్ని గణనీయంగా బలోపేతం చేస్తుంది. హెూమింగ్ సిస్టమ్స్‌లో అపోలో మైక్రో సిస్టమ్ యొక్క నైపుణ్యం 30సంవత్సరాలుగా ఉంది, గత ఆరు సంవత్సరాలు ఈ నిర్దిష్ట యూనివర్సల్ హెూమింగ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయడానికి అంకితం చేయబడింది. ప్రస్తుత ఉత్పత్తి క్రమం ఈ తరగతి హెవీ వెయిట్ టార్పెడోల కోసం ఒక పెద్ద అవసరాన్ని ప్రారంభించింది,ఇది అన్ని వ్యూహాత్మక జలాంతర్గాములలో అమర్చబడుతుంది. హైదరాబాద్‌లోని హార్డ్‌వేర్ పార్క్‌లో ఫిబ్రవరి 2025 నాటికి కమీషన్ చేయబడే ట్రాక్‌లో కంపెనీ యూనిట్ %×××% సదుపాయంతో, భారీ-స్థాయి ఉత్పత్తి కోసం డిమాండ్‌ను తీర్చడానికి కంపెనీ పూర్తిగా సిద్ధంగా ఉంది. కంట్రోలరేట్ ఆఫ్ నేవల్ ఆర్మమెంట్ నుండి వచ్చిన ఆర్డర్ కోసం ఎల్1 గా ప్రకటించబడినట్లు కంపెనీ ప్రకటించడం సంతోషకరం. దీని విలువ రూ. 5.73 కోట్లు. ఈ ప్రాజెక్ట్‌లో యాంటీ-సబ్‌మెరైన్ వార్‌ఫేర్ కోసం రాకెట్ గైడెడ్ బాంబ్‌ను అభివృద్ధి చేస్తారు, ఇది సాల్వోస్‌లోని ఓడల నుండి కాల్చే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఈ విజయం రాకెట్ గైడెడ్ బాంబ్‌ల యొక్క పూర్తి అభివృద్ధి తయారీలో కంపెనీ ప్రవేశించడాన్ని సూచిస్తుంది. గాలి, భూమి సముద్ర అనువర్తనాల కోసం సారూప్య ఆయుధ వ్యవస్థలకు మార్గం సుగమం చేస్తుంది.

# ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, మహేంద్ర హిల్స్' నందు హెల్త్ క్యాంప్ నిర్వహించారు. మహిళలలో పెరుగుతున్న రక్తహీనతను దృష్టిలో ఉంచుకొని, కళాశాల ప్రిన్సిపల్ డా.పి.స్నేహలత వైస్ ప్రిన్సిపల్ డా. స్వరూప, మరియు హెల్త్ సూపర్ వైజర్ డాక్టర్ ఎన్.సరోజ ఆధ్వర్యంలో- నారపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరికీ వైద్య,రక్త పరీక్షలు నిర్వహించి, అవసరమైన ఔషధాల పంపిణీ చేయడం జరిగింది. కళాశాలలోని వంటశాల, భోజనశాల, మరియు స్టోర్స్ ను పరీక్షించి, మంచిఆహార భద్రతా ప్రమాణాలు పాటించినందుకు కళాశాల యాజమాన్యాన్ని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌమ్య అభినందించడం విశేషం. ఈ క్యాంపును పీ హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌమ్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రిన్సిపల్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.